VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376 • • • Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 276] విజయవాడ • 23-12-1964 బుధవారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2·65	2 90

గుణము పొడుపు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు శీపు ఉమ్ము
సంజీవ్ గూడు సంధ్యపాడ
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అల్మంటోక్ సరముల బలవృద్ధి టానిక్
టిజిలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రుంగామలకు వైలము
మా స్థానికులుగా నుండుటకు మీ కిష్టమేనా?

అభివృద్ధినిరోధక వర్గాల ఒత్తిళ్లకు భారతప్రభుత్వం లొంగుబాటు

ప్రజాస్వామిక హక్కులపై దాడులకూ, ప్రజావ్యతిరేక విధానాలకూ యిదే కారణం

భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ నిర్ధారణ

అజయ్‌ఘోష్‌నగర్ (బొంబాయి), డిసెంబరు 21

కీర్తిశేషులైన ప్రధాని నెహ్రూ నాయకత్వాన రూపొందిన ప్రభుత్వ మౌలిక విధానాలు యథాతథంగానే వున్నవి అయితే శ్రీ శాస్త్రి ప్రభుత్వం ప్రతీప వర్గాల ఒత్తిళ్ళకు లొంగి ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా వారికి సౌకర్యాలు, సౌలభ్యాలు కల్పిస్తున్నది. ఆహారం, ధరల వంటి సమస్యల విషయంలో యిదే జరుగుతున్నది. ప్రభుత్వం ప్రజల ప్రజాస్వామిక హక్కులపై దాడులు జరుపుతూ వుంది ఇది కూడా అభివృద్ధి నిరోధక వర్గాల ఒత్తిడి ఫలితమేనని భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ భావిస్తున్నది.

మహాసభ వేటి దర్పం వరలిని సత్రికల వారికి వివరించుటకు పార్టీ ప్రతినిధి ఒకరు యీ విషయాన్ని చెప్పారని ఏ.టి.ఐ. వార్తా సంస్థ తెలిపింది.

దేశీయ, విదేశాంగ వ్యవహారాల్లో శ్రీ శాస్త్రి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మహాసభ చర్చించింది.

జాతీయ సమైక్యతకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, దేశంలో మతవాద శక్తులు పెరుగుదలను అరికట్టేటందుకు తొలి దర్యగా ఆర్.యస్ యస్. ను నిషేధించడం అవసరమని మహాసభ అభిప్రాయపడింది.

దేశంపై చైనాదాడి జరిగిన దరిమిలా దేశ రక్షణ పరిస్థితిని గూడా మహాసభ చర్చించింది.

శ్రీయుతులు ఎస్ పి. డాంగే సోమనాథ్ లాహిరీ, అజీజ్ ఆర్ ప్రొ. సతీష్ లూంబా, రాజబహదూర్ గౌడ్ ప్రభృతులు నేటి చర్చల్లో పాల్గొన్నారు.

ఆరుదవరి పార్టీ కార్యక్రమ ముసాయిదాను చర్చించిన కమిషన్ నివేదికను డాక్టర్ బి. బసవపున్నయ్య మహాసభలో ప్రవేశపెట్టారు.

తీర్మానాలు

ప్రజాస్వామ్య శక్తులను అణచటానికి దేశరక్షణ చట్టాన్ని ఉపయోగించడం వల్ల తీవ్రవిరసన తెల్పుతూ దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చేయబడిన వారినందరినీ విడుదల చేయాలని మహాసభ ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

పరిస్థితులు మారిన కారణంగా పౌరహక్కుల సవరణ పరిస్థితులరద్దాన్ని రద్దు జేయాలని, దేశ రక్షణ నిధి ధనమును ఎట్టి ఆలస్యం లేకుండా తొలగించడానికి మహాసభ డిమాండ్ చేసింది.

దక్షిణ అమెరికా, స్పెయిన్ పోర్చుగల్ దేశాలలో పాసిస్టు నియంతృత్వం క్రింద అణగారిపోయున్న ప్రజానీకంపట్ల మహాసభ సంపూర్ణ సానుభూతిని వ్యక్తంచేస్తూ మరొక తీర్మానించింది.

గోవా రేవులో తీవ్ర పరిస్థితి ఏర్పడడంవల్ల మహాసభ ఆందోళన వ్యక్తంచేస్తూ, కేంద్ర కార్మిక మంత్రి అక్కడ పరిస్థితులను స్వయంగా పరిశీలనకావించి, సమస్యను పరిష్కరించేందుకు తగుదర్యాప్తు గైకొనాలని మహాసభ తీర్మానించింది. కాకినాడ రవాణా సత్రమంగా, శాంతియుతంగా జరగటానికి అక్కడి ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యపడదని, అందువల్ల గోవా ముడిఇనుము పరిశ్రమకు నష్ట వాటిల్లే ప్రమాదం ఉందని మహాసభ పేర్కొన్నది.

బొంబాయి, పూనా, తాణాపూర్, బొడలా వాడలలో అధిక వేతనాలకోసం, ఉన్నత జీవనపరిస్థితులకోసం గత వారం నుండి సమ్మెసాగిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులలోని డాక్టర్, ఇండర్నీలు కోర్కెలను మహాసభ పూర్తిగా బలపరుస్తున్నదనీ డాక్టర్ల కోర్కెలను బలపరుస్తూ కార్మిక సంఘాలు కార్మికులు, దేశంలోని గ్రామీణ జనావళి యావత్తూ సానుభూతిగా కార్యాదరణకు పూనుకోవాలని మహాసభ తీర్మానించింది. ఒకవైపు దేశప్రజల ఆరోగ్యాభివృద్ధిని సాధించాలని కాంగ్రెసుపార్టీ ప్రభుత్వం ప్రచారం కావిస్తూ, డాక్టర్లకు సరియైన అవకాశాలను కల్పించడంలోనూ, సమంజసమైన వేతనాలను ఇవ్వటంలోనూ వైవల్యం చెందటం విచారకరమని మహాసభ పేర్కొన్నది.

పంచదార బ్లాక్ మార్కెట్

లోక్‌సభలో ఆహారమంత్రి అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబరు 22

కంట్రోలుధరలకు పంచదార నమ్మలుజరుగుతున్నా, దాని సరసనే దొంగవర్తకంకూడా సాగుతున్నదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పేరు లోక్‌సభలో అంగీకరించారు.

వినిమయదార్లకు కార్డులు ఇవ్వటం ద్వారా దొంగ వ్యాపారం సాగనీయకుండా ప్రభుత్వం సకల చర్యలు తీసుకున్నదన్నారు.

కిలో 2 రూపాయల బ్లాక్ మార్కెట్టులో పంచదార అమ్మకం జరుగుతున్న సంగతి వాస్తవమేనా అని శ్రీ యస్. యమ్. బెనర్జీ మరికొందరు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ పంచదారవారని కొందరు గ్రామీణులు కంట్రోలు రేటుకు కాని, తిరిగి వారు ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారని అన్నారు.

పంచదార మిల్లులు చెరకు సప్లయి విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని గురించి ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ కొన్ని చిక్కులు ఎదుర్కొంటున్నా, పంచదార ఉత్పత్తి తగ్గలేదన్నారు.

దేశంలకు పరకు జరిగిన ఉత్పత్తిని గణనలోకి తీసుకుంటే గతసంవత్సరం ఇదేకాలంతో జరిగిన ఉత్పత్తికంటే ఈ ఏడాది ఎక్కువగా వుందనిపిస్తున్నదన్నారు.

పంచదార సప్లయిపై కంట్రోలు ఎత్తివేయడానికి ప్రభుత్వానికున్న అడ్డంకి ఏమిటని శ్రీ దురువేది అడిగారు.

కంట్రోలు లేకపోతే ధరలు పెరుగుతాయని మంత్రి అన్నారు.

పడగకింద కప్ప బ్రతుకు కోరుకో తగినదేనా?

(ప్రెస్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో)

"ఉమ్మడి అణ్వాస్త్ర పథకం అణాయుధ ప్రమాదానికిదోహదం"

హెల్సింకీలో మికోయాన్ హెచ్చరిక

హెల్సింకీ, డిసెంబరు 21

నాటోకూటమి ఉమ్మడి అణ్వాస్త్ర బలగం ఏర్పాటు పథకం అణుయుద్ధ ప్రమాదాన్ని ఎక్కువ చేస్తుందని ఆ పథకాన్ని త్రిప్పికొట్టడానికి సకల ప్రయత్నాలూ చేయాలని సోవియట్ అధ్యక్షులు మికోయాన్ నేడిక్కడ హెచ్చరించారు.

ప్రస్తుతం మికోయాన్ ఫిన్లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షులు కెక్కోనెన్ నేటిరాత్రి సోవియట్ అధ్యక్షుని గౌరవార్థం చేసిన విందు సందర్భంలో మికోయాన్ ప్రసంగిస్తూ నాటో దేశాల ఉమ్మడి అణ్వాయుధ బలగం ఏర్పాటుకు తలపెట్టిన పథకాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఈ ప్రతిపాదనను సోవియట్ యూనియన్ వ్యతిరేకిస్తున్నదని ఆయన ప్రకటించారు. ఈ ప్రతిపాదనను ఏ పద్ధతిలోను ఉత్తర యూరప్ దేశాలు బలపరచబోవని, ఫ్రాన్సు ఇంగ్లాండు దేశాలు కూడా ఈ ప్రతిపాదన పట్ల అభిరాయ వ్యక్తత చేయలేదని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

ఈ ప్రతిపాదన అత్యంత ప్రమాదకరమైనది. ఎందువలనంటే రెండవప్రపంచయుద్ధానంతరం యూరప్‌లో ఏర్పడిన సరిహద్దులను మార్చిదలాని పశ్చిమ జర్మనీ సామ్రాజ్యవాదులు కలలు గంటున్నారు. అణ్వాస్త్రముమీద నొక్కాలని వీరు కాంక్షిస్తున్నారు. ఈ విధంగా నాటో కూటమి పశ్చిమ జర్మనీలు, జర్మనీ సమస్యా పరిష్కారానికి అభేద్యమైన నూతన అవరోధాలు కల్పించాలని భావిస్తున్నాయి ఉమ్మడి అణ్వాస్త్ర బలగం రూపొందిన బడితే, అణుయుద్ధ ప్రమాదం పెచ్చు పెరుగుతుంది. ఈ పథకాన్ని త్రిప్పికొట్టడానికి సకల ప్రయత్నాలు జేయాలి. యూరప్ భద్రతకు, జర్మనీ సమస్య శాంతియుత పరిష్కారానికి హానీ ఏర్పడరాదని" అని ఆయన నొక్కి చెప్పారు.

హైద్రాబాద్ క్రికెట్ టెస్టు పోటీ

హైదరాబాద్, డిసెంబరు 22- రతి ఆయన-అన్నారు.

ఇంతవరకు ఇట్టు నేడు రెండవ ఇన్నింగ్సులో 378 పరుగులు చేసి లీడ్ విరామ సమయానికి ఒక గంట ముందుగానే అల్‌బెట్ అయింది.

ఇప్పటికే రష్యా ఇచ్చిన మిగ్ విమానాలు గాక, మిస్సైలీలు కూడా ఇవ్వడానికి అంగీకరించిందన్నారు.

రష్యా ఉక్కు నిపుణుల భారత్ రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 21

రష్యా విదేశీ ఆర్థిక వ్యవహారాలమంత్రి డిప్యూటీ చైర్మన్ ఎం. వి. షెర్బీ ల్‌నాయకత్వాన సోవియట్ యూనియన్ ఉక్కు నిపుణుల బృందం రేపు ఢిల్లీ చేరుతుంది.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన గురించి వీరు కేంద్రప్రభుత్వంతో తుది సంప్రదింపులు జరుపుతారు.

భారత రక్షణ పాటవం అభివృద్ధికి రష్యా సహాయం

అనుకున్న ప్రకారం వస్తుందని చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 22

ఉభయ దేశాల మధ్య జరిగిన ఒప్పందాల మేరకు భారత రక్షణ పాటవం అభివృద్ధికి రష్యా తోడ్పడ్డానన్న మేరకు ఇచ్చితంగా సహాయం అందచేస్తుందని సోవియట్ ప్రభుత్వంలో ఇటీవల జరిపిన మార్పుల తర్వాత హామీ లభించిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీయుతులు అబ్దుర్ సమీ, ఐ.కె. గుజ్రాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఇప్పటికే రష్యా నుండి పరికరాలు వచ్చాయన్నారు. రక్షణ విషయాలలో భారతదేశానికి సహాయ పడుచున్న నిపుణులు ఈ రోజే ఢిల్లీ వస్తారు.

జాతీయ ప్రజాతంత్రం స్వరూప స్వభావాలు

పార్టీ కార్యక్రమంలోని కొన్ని అంశాలను పరిపుష్ట మొనర్చుతూ మహాసభ నిర్ణయం

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

అజయ్‌నగర్, డిసెంబరు 22

"ప్రధానంగా కార్మికవర్గం నాయకత్వాన రైతాంగం కూడా పాల్గొనే పోరాటాలలో ప్రాదుర్భావం పొందే జాతీయ ప్రజాస్వామిక సంఘటనలో, జాతీయ బూర్జువా వర్గంలోని కొన్ని భాగాలు నిర్మాణాత్మక పాత్ర నిర్వహిస్తూ, అందులో అంతర్భాగం కాగలవని" స్పష్టీకరించే అంశాన్ని కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంలో చేరుస్తూ సప్తమ మహాసభ నేడు నిర్ణయించింది

పార్టీమహాసభలో నిన్న ముసాయిదా కార్యక్రమంపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. కార్యక్రమం ముసాయిదాను, దానికి వచ్చిన అనేక సవరణలను సమగ్రంగా పరిశీలించిన కమిషన్ నివేదికను కన్వీనర్ డాక్టరు అధికారి విన్న మహాసభకు సమర్పించారు. కార్యక్రమం ముసాయిదాలోని ఏ ఏ భాగాలను కమిషన్ పరిపుష్ట మొనర్చిందో ఆయన వివరించారు.

జాతీయ విమోచన పోరాటాలలో కార్మిక, కర్షకుల పాత్రను మరింత పక్కాణించవలసిన అవసరం వున్నదని కమిషన్ భావించింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన వెనువెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు గట్టిగా పోరాడటానికి బదులు, సామ్రాజ్య దేశాలనుంచి ఆర్థిక సహాయాన్ని ఆశించి, రాజీ విధానాలు అనుసరించడంవల్ల జరిగిన నష్టాన్ని మరింతస్పష్టంగా పేర్కొనాలని, మన ఆర్థిక స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన దేశాల ఆర్థిక సహాయం ప్రాధాన్యాన్ని స్పష్టంగా గుర్తించాలని కమిషన్ అభిప్రాయపడింది.

పెట్టుబడిదారీ అభివృద్ధి సహజంలోని అంతర్గత వైరుధ్యాలను పరిశీలించే సందర్భంలో గుత్తాధిపత్య సంస్థలకు ఇవ్వబడిన విపరీతమైన రాయితీలను, ప్రభుత్వ రంగంలోకి జాతీకంద పీల్లులాగా జొరబడడానికి ఆ సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను గుర్తించాలని కమిషన్ పేర్కొన్నది.

భారతదేశంలోని రాజ్యాంగ వ్యవస్థ స్వభావం, రాజ్యాంగవ్యవస్థపై బడా బూర్జువా వర్గానికి, భూస్వాములకు గల ప్రభావం, నలుకుబడి మున్నగు అంశాలపై విన్న పార్టీ మహాసభలో గణనీయమైన చర్చ సాగింది. ఈ చర్చ సందర్భంలో శ్రీయుతులు వాసుదేవన్ నాయర్, భూపేష్ గుప్తా, భవానీ సేన్ గార్లు ముఖ్యమైన ప్రసంగాలు చేశారు

భారత రాజ్యాంగవ్యవస్థ స్వభావం గురించి కార్యక్రమం ముసాయిదా లోని నిర్వచనాన్ని వుంచాలని మహాసభ చివరకు నిర్ణయించింది.

ప్రస్తుత ప్రభుత్వం యొక్క ప్రజాస్వామిక వ్యతిరేక లక్షణాలకు నిదర్శనగా కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దుచేయడాన్ని కూడా ఉదాహరించాలని మహాసభ భావించింది.

జాతీయ ప్రజాస్వామిక విప్లవ ధ్యేయం గురించి, పెట్టుబడిదారేతర పథం గురించి మహాసభలో విశదరీతిలో చర్చ సాగింది

పెట్టుబడిదారేతర పథం అంటే ఏమిటో మరింత నిర్దిష్టంగా పేర్కొనబడింది ప్రస్తుతం మన దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ అభివృద్ధి క్రమాన్ని తిప్పి కొట్టాలి, అంటే, పెట్టుబడిదారీ విధానాభివృద్ధిని క్రమేణా పరిమితం చేసే దశయే పెట్టుబడిదారేతర పథం. మన దేశం సోషలిజం దశగా పురోగమించే మార్గం చేపట్టడానికి అవసరమైన ప్రాథమిక చర్యలు ఈ దశలోనే అమలు జరుగుతాయి

జాతీయ ప్రజాస్వామిక సంఘటన ప్రాదుర్భావం పొంది, పెంపొందే క్రమాన్ని విశదం చేసే సూత్రీకరణకు మరింత సృష్టీకరించారు

"ప్రజోద్యమాలు మహోన్నత స్థాయిని చేరుకొనే కొందీ జాతీయ ప్రజాస్వామిక

(మిగతా 2 వ పేజీలో)

మాస్కో ప్రకటనలకు భిన్నమైన చైనాపార్టీ ప్రత్యామ్నాయపంథా

నిరాకరిస్తూ కమ్యూనిస్టుపార్టీ మహాసభ తీర్మానం

బొంబాయి, డిసెంబరు 21

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలు 1957 లోనూ, 1960 లోనూ మాస్కో సమావేశాల్లో ఆమోదించిన తీర్మానాలకు భిన్నంగా చైనా కమ్యూనిస్టు పార్టీ తీసుకుంటున్న వైఖరులను నిరాకరిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ శుక్రవారంనాడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సిద్ధాంత సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఆమోదించిన తీర్మానం 7500 పదాలు వున్నాయి.

ఈ తీర్మానాన్ని నేడు పత్రికలకు విడుదల చేశారు.

చైనా నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు భారత కమ్యూనిస్టు పార్టీలో అన్యవర్గ శోరణుల ప్రవేశానికి, విచ్ఛిన్న దర్యంకూ అవకాశాలు కల్పించాయని యీ తీర్మానం విమర్శించిందని పి. టి. ఐ. వార్తాసంస్థ తెలిపింది.

చైనా పార్టీ ప్రత్యామ్నాయ పంథా, అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమాన్ని ఇంచుమించుగా విభక్తమయిపోయే స్థితికి తెచ్చింది. ఇది భారత కమ్యూనిస్టుపార్టీ విషయంలో అతి మొరటయిన రూపంలో వ్యక్తమైందని ఈ తీర్మానంలో వుంది.

"భారతదేశం అలీన విధానాన్ని అనుసరిస్తున్న దేశమనే అంశాన్నిచాచి విస్మరించారు. పంచ శీలాల్ని త్రోసి రాజని శరిహద్దు వివాదాన్ని పరిష్కరించేందుకు మెక్‌మెహాన్ రేఖపైకి సైనికదాడికి పూనుకున్నారు.

"ఆ దాడికి ముందుగా వారు భారతదేశ

(మిగతా 5 వ పేజీలో)

గుజరాత్‌లో ఆహారపరిస్థితి

లోక్‌సభలో కాల్ ఎటెన్షన్ తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

గుజరాత్‌కుఅవసరమయినముతకధాన్యాన్ని రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలనుండి సంపడానికిప్రయత్నిస్తున్నామని శ్రీయస్. యమ్ బెనర్జీ, శ్రీ ఇందూలాల్ యగ్నిక్ మరికొందరు ప్రతిపాదించిన కాల్ ఎటెన్షన్ తీర్మానానికి సమాధానం యిస్తూ ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

గుజరాత్‌లో ఆహార సమస్య క్లిష్టంగా వున్న సంగతి కేంద్రానికి తెలుసునని మంత్రి అన్నారు. కేంద్రం నిల్వలనుండి పాద్యమయినంత ఎక్కువగా నియ్యం. గోదుమల్ని పంపడానికి ప్రయత్నం చేస్తున్నామని మంత్రి అన్నారు.

పాట్నా చీఫ్ జడ్జి శ్రీ వైద్యనాథఅయ్యర్ రామస్వామిని సుప్రీంకోర్టు జడ్జిగా నియమించారు.

'కాంగోలో సైనికచర్య తక్షణం నిలిపివేయాలి'

భద్రతా సంఘంలో ఘనా ప్రతినిధి డిమాండ్

ఐ. రా. స. డిసెంబరు 21

కాంగోలో సైనికచర్యను తక్షణం అంత మొందించేందుకు భద్రతా సంఘం ఉత్తర్వు చేయాలని ఘనా ప్రతినిధి నేడు భద్రతాసంఘ సమావేశంలో డిమాండ్ చేశారు.

శ్వేత జాతి కిరాయి సైనికులను ఉపసంహరించివేయాలని, విదేశీ సైనిక సహాయాన్ని అరికట్టాలనికూడా ఆయన డిమాండ్ చేశారు.

కాంగో ఏకైక నాయకుడు షోంబే అని ఆయనను సమర్థించాలని చెప్పే సందర్భంలో కాంగోలో జాతీయ సామరస్యము పాదింపబడదని ఆయన స్పష్టీకరించారు

జెకోస్లావేకియా ప్రతినిధి మాట్లాడుతూ స్టాన్లీవిల్లీలోవియూరోపియన్లకు సహాయం చేయవలసినదిగా షోంబే ప్రభుత్వం చేస్తున్న అర్థనను, ద్వితీయ ప్రపంచ యుద్ధానికి పూర్వం జెకోస్లావియావారు శిక్షిస్తున్నారనే మిషపై జోక్యం కల్పించుకొనవలసినదిగా జెకోస్లావేకియాలోని సుడెటెన్ జర్మన్లు హిట్లరుకుచేసిన అభ్యర్థనకూ సామ్యం ఉందన్నారు.

సూడాన్ ప్రతినిధి ప్రసంగిస్తూ తమ ప్రభుత్వం స్టాన్లీవిల్లీలోని విప్లవవాదులకు

(మిగతా 2 వ పేజీలో)



విశాలాంధ్ర

దేశరక్షణచట్టం, అత్యవసర పరిస్థితి రద్దుచేయాలి

దేశ రక్షణ చట్టం దుర్వినియోగం చేస్తూ దాని నింకా కొనసాగించుతున్న ప్రభుత్వ చర్యను కమ్యూనిస్టు పార్టీ మరొకసారి ఖండించింది. ప్రజాతంత్ర శక్తులను అణచివేయడానికి దేశరక్షణ చట్టం ఉపయోగిస్తూన్నందుకు కమ్యూనిస్టుపార్టీస ప్రమమహాసభ తీవ్రనిరసన తెలియచేసింది ఈచట్టం క్రింద అరెస్టయినవారందరినీవిడుదల చేయాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటించుతూ మహాసభ తీర్మానించింది పరిస్థితులు మారినా పాతపద్ధతులతో ప్రభుత్వం అంటిపెట్టుకొని ఉండడం విజ్ఞత అనిపించుకోదు. అత్యవసర పరిస్థితి అనేది ఈనాడు రేడియో ఉపకరణపుడు ప్రసారాలలో తప్ప వాస్తవంగా లేదు. పాలకవర్గాలు, పాలకవర్గ మంత్రులు ఎపుడైనా ఆపదలో చిక్కున్నపుడు ఈ "అత్యవసర పరిస్థితి" ని వారు "పాహిమాం" అని వేడుకోడానికి తప్ప నిజంగా అత్యవసర పరిస్థితి ఉన్నట్లు ప్రజలు భావించడం లేదు

అందుచే ఈనాడు దేశ రక్షణ చట్టంగాని, దేశ రక్షణ నిబంధనలు గాని, ఇంకా కొనసాగించవలసిన అవసరం ఏమీలేదు సత్వరమే ఈ చట్టాన్ని నిబంధనలను రద్దుచేయాలని కమ్యూనిస్టుపార్టీ మహాసభ కోరుతున్నది.

1962 నవంబర్‌లో చైనా దాడితో జాతీయ అత్యవసరపరిస్థితిని ప్రభుత్వం ప్రకటించింది అనేకమందికమ్యూనిస్టులను అరెస్టుచేసింది. వారిలో ఇంకా కొందరు ఈనాటికీ జైళ్ళలో మ్రగ్గుతూనే వున్నారు

దేశ రక్షణచట్టం, అత్యవసర పరిస్థితి ఆ తర్వాత అధికారుల చిత్తవికారం విచ్చలవిడిగా ఉపయోగింపబడ్డాయి శాంతియుత చట్టబద్ధ ఆందోళనలను సైతం వీటిని ఆధారంగా తీసుకొని అణచివేయ ప్రారంభించింది. నానాటి దుర్భరమౌతున్న ఆహార పరిస్థితి గురించీ, చుక్కలంటుతున్న ధరల గురించీ, హెచ్చుతగ్గులు లేని జీతాల భారం గురించీ, కనీస వేతనాలు బోనస్ అధిక ధరల అలవెన్సు కార్మిక సంఘాల గుర్తింపు మున్నగు సమస్యలపై ఆందోళన చేస్తున్న కార్మికులపైకూడ దేశరక్షణ చట్టం ప్రయోగింపబడింది

గత ఆగస్టులో "గుజరాత్‌బంద్" సందర్భంగా అరెస్టయిన 35 మంది ప్రజానాయకులు, కార్యకర్తలు ఇంకా జైళ్లలో మ్రగ్గుతున్నారు. ఆహార పదార్థాలకై సత్యాగ్రహం చేసిన సందర్భాలలో కూడా, గత ఆగస్టులో అనేక రాష్ట్రాలలో ఈ చట్టం దుర్వినియోగం చేయబడింది. సెప్టెంబరు 25 "భారత్‌బంద్" సందర్భంలోనూ పశ్చిమ బెంగాల్‌లోని సాంస్కృతిక సమ్మెల సందర్భంలో కూడా ఈ దండనాయుధం ఉపయోగించబడింది భోపాల్‌లో భారీ విద్యుత్ కర్మాగార కార్మికులు వారు సాగించిన పోరాటానికిగాను 30 మంది డిటైన్ చేయబడ్డారు.

ఒరిస్సా విద్యార్థుల సమ్మె వెల్లువ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు గురుచరణ్ పట్నాయక్‌ను అరెస్టుచేసి ఆ తర్వాత విడిచిపెట్టారు.

ఇటీవల అక్టోబర్‌నెల చివరలో పోటీపార్టీ మహాసభ కలకత్తాలో జరిగినప్పుడు పశ్చిమ బెంగాల్ పోటీ పార్టీ నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది. హఠాత్తుగా అరెస్టుచేసి ఎటువి విచారణ లేకుండా వారిని ఎందుకు డిటైన్‌చేసిందో ఎలాంటి సంజాయిషీని ఇవ్వలేదు తమచర్యను సమర్థించుకో వీలైన ఏ కారణాన్నీ ప్రభుత్వం చూపలేదు.

సరిహద్దు సంఘర్షణ సమసిపోయి రెండేళ్ళు దాటిపోయింది. కొన్ని రాష్ట్రాలలో డిటెన్యూలను విడుదల చేయడానికి అడ్డురాని అత్యవసర పరిస్థితి ఇంకా విడుదల కాని వారి విషయంలో ఎందుకు వర్తించదో అనూహ్యంగా ఉన్నది.

దీర్ఘకాలంగా ఈ డిటెన్యూలను జైళ్ళలో నిర్బంధించడం అవాంఛనీయం, అమానుషం. ఇది ప్రజాతంత్ర హక్కులపైన, ప్రాథమిక రాజ్యాంగ హక్కులపైన ఘాతి చేయడమే. సుప్రీమ్‌కోర్టు కూడా డిటెన్యూలను విడుదలచేయాలని ఆదేశించినా, రాష్ట్రపతి ఆజ్ఞ నుపయోగించి వారిని కారాగారంనుండి విముక్తిచేయని సందర్భాలుకూడా ఉన్నాయి న్యాయాధీశుల తీర్పులపట్ల ప్రభుత్వం ఎంతటి గౌరవమర్యాదలు చూపుతున్నదో ఈ ఒక్క ఉదాహరణే చాలు.

అక్రమమూ, అన్యాయమూ అనాలోచితమైన ఈ అరెస్టులను డిటెన్యూలనూ పార్టీ మహాసభ తీవ్రంగా ఖండించింది అరెస్టయిన వారినీ డిటెన్యూలనూ అందరినీ సత్వరం విడుదల చేయాలని కోరుతుంది

రెండేళ్ళ క్రితం అత్యవసర పరిస్థితి పేరిట చేజిక్కించుకొన్న అధికారాలను రాజకీయ ప్రత్యర్థులను అణచడానికి ఉపయోగించుకొంటున్న సిగ్గుమాలిన ఈ వైఖరిని పౌర స్వాతంత్ర్యం కోరే వారంతా ఖండించాలని కోరుతున్నాం "అత్యవసర పరిస్థితిని", "దేశ రక్షణ" చట్టాన్ని రద్దుచేయడానికి కమ్యూనిస్టుపార్టీ శాఖలన్నీ ప్రజాతంత్రసంఘాల, వ్యక్తుల సహకారంతో తీవ్రమైన ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం

గోవా రేవు కార్మికులపై కాల్పులు

న్యాయవిచారణజరిపించాలని శ్రీ శ్రీ వాత్సవా డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 21

మార్మాగోవా రేవులో కార్మికులు సమ్మె చేస్తున్న మిలిటెంట్ (శ్రేణులు నడిపేవారు), పోర్టు, డాక్ కార్మికులపై నిన్న పోలీసులు జరిపిన కాల్పులను, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. శ్రీ వాత్సవా నేడు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని డిమాండు చేశారు

అదనపు కరువుభత్యం వేతనాలకోసం నెలరోజులనుండి రేవు కార్మికులు సమ్మె చేస్తున్నారు కార్మికులు గా సమ్మె చేస్తున్న వీరిపై నిన్న పోలీసులు కాల్పులు జరిపి ఇద్దరిని పొట్టన బెట్టుకొన్నారు.

ఇక్కడ ఏర్పడిన పరిస్థితిలోని విచిత్రమేమంటే, కార్మికుల కోర్కెలపై పరిశీలన జరుపుటకు ఒక కమిషన్‌ని ఏర్పాటు చేసిన తరువాత తమ డిమాండ్లకై పెళ్ళబూనికి కార్మికులు సంసిద్ధులయ్యారని, కాని వారిని అందుకు అనుమతించలేద , వీరు తమ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంలో తాను కేంద్ర కార్మిక శాఖమంత్రి శ్రీధర్ పరిస్థితిని దినపత్రికలు నివేదించినట్లు కాకుండా సరిగా అర్థంచేసుకొని, కార్మికులను తిరిగి పనుల్లో చేర్చిందాలని, అరెస్టుకాబడిన కార్మిక నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరానని, అందుపై వారు, ఈ విషయంలో పరిశీలన జరిపి తగుసహాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు, వెంటనే ప్రాంతీయ లేబరుకమిషనర్‌ని అక్కడికు పంపిస్తానని చెప్పారని అన్నారు.

ఈమధ్యలో సమ్మెలో పాల్గొన్నవారినితమ పనుల్లోకి తిరిగి తీసుకొనకుండా, కొత్తవారిని తీసుకోవటానికి మేనేజిమెంటువారు ప్రయత్నించటం మొదలు పెట్టారు దానితో సమ్మె పరిస్థితి తీవ్ర రూపం ధరించింది అని వీరు తమ ప్రకటనలో వివరించారు.

గోవా పోలీసు కాల్పుల్లో ఇద్దరి మరణం

వాస్కోడిగామా, డిసెంబరు 21

వాస్కోడిగామాలో ఇప్పటికి 73 మందిని పోలీసులు అరెస్టు చేశారు, వీరిలో 50 మంది స్త్రీలు కూడా గలరు. ప్రస్తుతం అమలులో వున్న 144 వ సెక్షన్ నిషేధాజ్ఞలను మరొక నెల పొడిగించారు.

వాస్కోడిగామాలో శాంతియుతంగా సమ్మె చేస్తున్న రేవు కార్మికులపై నిన్న పోలీసులు జరిపిన కాల్పుల వలిగా ఇద్దరు మరణించారని, నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

నిన్న పోలీసు కాల్పులో ఒక వ్యక్తి మరణించాడని, మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని చెప్పబడింది. కాని ఈవేళ పోలీసులు చెప్పిన కథనం ప్రకారం అస్వస్థతకి తీసుకువెళుతున్న దారిలో ఒక వ్యక్తి మరణించాడని, మరొకవ్యక్తి ఇక్కడగల అస్పత్రిలో ప్రథమచికిత్సచేసిన అనంతరం పాంజిమ్ అస్పత్రికి గొనిపోతున్న సమయ లో దారిలో ఇక్కడకు పదిమైళ్ళ దూరంలోగల కొర్తాలం వద్ద మరణించడం జరిగింది.

పాక్‌తో నిర్యుద్ధసంధికి భారత్ సంసిద్ధత

ప్రధాని శాస్త్రి పునరుద్ఘాటన

శాంతినికేతన్ డిసెంబరు 21

భారతదేశం చేస్తున్న రక్షణ ప్రయత్నాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికేనని పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం పూర్తిగాహేరబాటని ఆ దేశంతో నిర్యుద్ధ సంధి చేసుకోవడానికి భారత దేశం సిద్ధంగా వుందని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ జరిగిన సభలో పునరుద్ఘాటించారు

ఉభయదేశాలమధ్య కొన్ని విభేదాలు వున్నప్పటికీ, రెండుదేశాలమధ్య సాయుధ సంఘర్షణకు అవకాశం లేదని స్పష్టపర్చడానికి భారత దేశం ఈ నూతన చేయగా పాకిస్తాన్ తిరస్కరించిందని అన్నారు.

కాస్త ఇంకా ఇలా అన్నారు :

"వ్యక్తిగత నెహ్రూ ఈ ప్రతిపాదనను పలుమార్లు చేసారు. మేము పాకిస్తాన్‌తో యుద్ధం కోరటంలేదని నేను ఇటీవల పలుమార్లు స్పష్టం చేసాను. యుద్ధమే ఈ రెండుదేశాల మధ్య వస్తే ఈ ఖండ ప్రజలు ఇబ్బందులు, బాధలు చెప్పనలని కానని పేర్కొన్నాను.

భారతదేశం శాంతిని కోరుతోంది, ఏ దేశమూ తన రక్షణసమర్థాన్ని విస్మరించదు. గనుక భారతదేశంకూడా రక్షణ విషయంలో జాగ్రత్త వహించుకోంది.

భారతదేశంలో కొంతభాగంమాదని పాకిస్తాన్ కోరటం దావ్యంకాదు భారతదేశం నిర్యుద్ధ ఒడంబడిక చేసుకుంటామని చెప్పినా, పాకిస్తాన్ అంగీకరించకపోతే ఇంకా చేసేది ఏముంది?

మనపై దాడిచేయనిదే, ఎవరితోనూ మనం యుద్ధానికి దిగే సమస్యలేదు.

చైనాతో మనకున్న వివాదాన్ని శాంతియుత పంథాద్వారా, మన ఆత్మగౌరవానికి భంగంకలదని నష్టతో పరిష్కరించుకోవడానికి సర్వదా సిద్ధమే. ఈ దిశలో భారతదేశం ఒకరుగుముందుకువేసింది కాని చైనా వేసింది. ఏమీలేదు.

అణుబాంబుల్ని ప్రపంచంలో లేకుండా నిర్మూలించాలని భారతదేశం కోరుతోంది. అణుబాంబుల్ని నిల్వచేసిన దేశాలు ఇంకా వాటిని ఉత్పత్తి చేయవలదని భారతదేశం కోరుతోంది ఇంకా దేశాలకు ఈ దేశాలు అణుబాంబుల్ని సమకూర్చి చేయవద్దని కోరుతోంది. క్రమక్రమంగా సర్వ అణ్వాయుధ నిర్మూలన జరగాలని సూచిస్తుంది. అణుశక్తిని విద్యుత్పాదనికిగాను, ప్రపంచ మానవాళి సంక్షేమానికి వినియోగించాలని మనం కోరుతున్నాం.

మన స్వాతంత్ర్య సముపార్జనానంతరం చేసిన ప్రయత్నాలవల్ల పారిశ్రామిక రంగంలో కొంత ప్రగతిని సాధించాం. వ్యవసాయ రంగంలో సాధించడంవలసినంత అభివృద్ధి సాధించలేదు ఆహార కొరతవల్ల వస్తువుల ధరలు పెరిగాయి.

విదేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడానికి కోట్లాది రూపాయల విలువగల విదేశీ మారకాన్ని అప్పు పెట్టవలసి వస్తోంది. ఈ ద్రవ్యాన్ని పారిశ్రామికాభివృద్ధికి వినియోగించుకోవలసింది విదేశాల మీద తిండి గింజల కోసం ఆధారపడటం తగ్గితే మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి దోహదం చేస్తుంది

బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, తులల్య మోహ్ తదితరులు హాజరయ్యారు.

పార్టీ మహాసభ

(1 వ పేజీ తరువాయి)

సంపుటన అంతక తకు అధికారంగా సుపరిశాలమైనవిగా, సమగ్రతలమైనదిగా, బలీయమైనదిగా రూపొంది పాలక వర్గాల లోపల పెరుగుతున్న అభివృద్ధి విరోధక శక్తులను ఓడించి ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకొనే స్థితికి చేరుతుంది."

"ప్రధానంగా కార్మిక వర్గ నాయకత్వాన రైతాంగంకూడా పాలొనే పోరాటాలలో జాతీయ ప్రజాస్వామిక సంపుటన ప్రాదుర్భావంపొందుతుంది అసంపుటనలో జాతీయబూర్జువా వర్గంలోని, కొన్నిభాగాలుకూడా నిర్మాణాత్మకపాత్ర వహిస్తూ అందులో అంతర్భాగం కాగలవు."

జాతీయ ప్రజాస్వామిక సంపుటన అధికారలోకి రాగానే విదేశీ, స్వదేశీ గుత్తాధిపత్య సంస్థల గూడుపుఠాణీల ప్రాబల్యాన్ని నిర్మూలిస్తుంది; అవసరమైన భూసంస్కరణలన్నింటినీ అమలుజరుపుతుంది; జాతీయ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతుంది."

జాతీయ ప్రజాస్వామిక రాజ్యాంగవ్యవస్థను పార్టీమహాసభ ఈ క్రింది మాటలలో నిర్వచించింది :

జాతీయ ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థ అంతంతమాత్రం బూర్జువా భూస్వామ్య యంత్రాంగంగా ఉండరాదు జాతీయ ప్రయోజనాలకు, సామాన్య ప్రజల ప్రయోజనాలకు పరిణామకరమైన అంతర్గత వైరుధ్యాలను సంక్షోభాలను తెచ్చిపెట్టే పెట్టుబడిదారీ ఆర్థికవిధానాన్ని పాటించే బూర్జువావర్గ యంత్రాంగంగా అది ఉండకూడదు. బూర్జువావర్గ గుత్తాధిపత్యానికి వ్యతిరేకిస్తుంది.

"జాతీయ ప్రజాస్వామిక సంపుటన చేరలోని జాతీయ ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థ ఒక విప్లవకర్తన దశను సంతరించినట్టిది సామ్రాజ్యవాద ప్రయోజనాలకు వ్యతిరేకిస్తాలని. పెమీఫ్యూడల్ శక్తులను నిర్మూలించాలని గుత్తాధిపత్య సంస్థల అధికారాన్ని అణచివేయాలని కోరే వర్గాలన్నీ కలిసి ఈ దశలో రాజ్యాంగాధికారాన్ని నిర్వహిస్తాయి. ఈ వర్గ కలయికలో ఏకైక కార్మిక వర్గ నాయకత్వం నెలకొనేస్థితి ఇంకా ఏర్పడదు. అయితే ఏకైక బూర్జువావర్గ నాయకత్వం అంతంతమాత్రం కాగలిగిన పరిస్థితి మాత్రం నెలకొంటుంది"

"కార్మిక కర్షక ఐక్యసంపుటనను జాతీయ ప్రజాస్వామిక ఐక్యసంపుటన ప్రభుత్వానికి ఆ ఐక్యసంపుటిలోని వర్గ కలయికకు మూలకందంగా వుంటుంది కనుక, ఆ సంపుటనలో కార్మికవర్గం రానురాను నాయకత్వ స్థానంలోకి రాగలుగుతుంది. ఎందుచేతనంటే జాతీయ ప్రజాస్వామిక సంపుటనను ప్రారంభించే వర్గమూ, నిర్మించే వర్గమూ ఇదే "

ఈ క్రింది అతిముఖ్యమైన అంశాన్ని కార్యక్రమంలో చేర్చారు:

"జాతీయ ప్రజాస్వామిక సంపుటన నిర్మాణంఅంటే అర్థం అభ్యుదయకరవాదులన్నీ కాంగ్రెస్‌లో లీనం కావడంగాని, కాంగ్రెసులో లాంఛనంగా సంపుటన ఏర్పర్చడం గాని కానేకాదు."

నిన్నటిరోజున మహాసభలో హైతి, అర్జెంటీనా, సూడాన్ దేశాల నాయకుల ప్రతినిధులు ప్రసంగించారు.

కార్యక్రమం ముగిసాయిదాపై ఇంకా చర్చ కొనసాగుతున్నది.

నిన్న ఉదయం సమావేశానికి శ్రీ సుందరం మొదలియార్ అధ్యక్షతవహించారు. సాయంత్రం సమావేశానికి శ్రీమతి రేణూ చక్రవర్తి అధ్యక్షత వహించారు.

కార్యక్రమం ముగిసాయిదా పరిశీలించిన కమిషన్ నియమించిన కార్యక్రమ రచనా ఉపసంఘంలో పర్యుడు డాక్టరు అధికారి శ్రీయుతులు కె.వి.సేన్, నీలం రాజశేఖరరెడ్డి, అవతార్‌సింగ్ మల్లా (హ్రా, భూపేశ్‌గుప్తా, శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీవాసుదేవనాయర్

గుడివాడ బ్లాక్‌లో 40 మంది టీచర్లకు ఒకేసారి బదిలీలు

గుడివాడ, డిసెంబరు 20

గుడివాడ బ్లాక్‌లోని 40 మంది ప్రాథమికోపాధ్యాయులను ఒకే వర్యాయం బదిలీలు చేస్తూ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ టి. రామప్రకాశరావు ఈ నెల 14 వ తేదీన ఉత్తర్వులు జారీచేశారు. సంవత్సరం మధ్యలో ఈవిధంగా బదిలీలు చేయడంవలన హైస్కూళ్లలో చదువులు చెప్పించు కుంటున్న టీచర్లు వారి విద్యల చదువులను ఏ విధంగా కొనసాగించాలా అన్న తీవ్రందోళనలో వున్నారు. దాదాపు ఇప్పుడులకు లోనవుతున్నారు. అంతేకాక ప్రాథమిక పాఠశాలల్లో సంవత్సరంలో సగం కాలం ఒకటీడరు. మారి కొంత కాలం అయితే టీడరు అయితే చిన్న పిల్లల చదువులకు కూడా ఎంతో నష్టం ఏర్పడే అవకాశం ఉంది.

ఈ విధంగా బ్లాక్‌లో ఉపాధ్యాయులను ఎప్పుడు పడితే అప్పుడు బదిలీలు చేయడం, వారిని అనేక బాధలకు గురిచేయడం తప్ప వేరుకాదని, ఈ విషయమై ప్రభుత్వం వెంటనే తగు చర్యతీసుకోవాలనీ ఈ ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ బ్లాక్‌లో ఇదివరకుకూడా ఇదే విధంగా బదిలీలు జరిపారు.

కైరాన్ పుత్రరత్నం తిరిగి అరెస్టు

అమృతసర్, డిసెంబరు 21

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ కుమారుడు సురేందర్ సింగ్‌కైరాన్‌ను నేటి పొయుంత్రం పోలీసులు తిరిగి అరెస్టు చేశారు.

దొంగతనం, హత్యాప్రయత్నం, ప్రభుత్వోద్యోగి తన విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చకుండా అవరోధకం కల్పించాడన్న నేరాలపై ఈ అరెస్టు జరిగింది.

దాస్ కమిషన్‌ని అనుసరించి కేసులకు ప్రత్యేక కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కైరాన్ అవినీతి చర్యలకు సంబంధించిన దాస్ కమిషన్ నివేదిక ననుసరించి ఉత్పన్నమైన సివిల్, క్రిమినల్ కేసుల వ్యవహారాన్నంతా చూచేందుకు, పంజాబు ప్రభుత్వం ఒక రిటైర్డు జడ్జి అధ్యక్షత క్రింద త్వరలోనే ఒక కమిటీని ఏర్పరుస్తుందని హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ జె యల్ హతి నేడు రాజ్యసభలో తెలిపారు

దాస్‌కమిషన్ నివేదిక ననుసరించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఇకముందు కూడా అవసరమయితే చర్యలతీసుకుంటామని కూడా ఆయన సభవారికి హామీ ఇచ్చారు.

పాకిస్తాన్ ప్రతీకార చర్య

ఢిల్లీ అసమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబరు 22

కరాచీలోని భారత హైకమిషనర్ కార్యాలయానికి చెందిన ద్వితీయ కార్యదర్శి శ్రీ ఆర్. ఎన్ జోషీపై పాక్ ప్రభుత్వం చేసిన నేరారోపణలను నిరాకరిస్తూ, భారత ప్రభుత్వం నిన్న ఒక అసమ్మతి ఎత్తాన్ని పంపించింది.

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయానికి చెందిన ద్వితీయ కార్యదర్శి గూడచారి చర్యలకు పాల్పడిన దున అయనను భారత దేశంనుండి తక్షణం ఉపసంహరించాలని భారత ప్రభుత్వం కోరవలసి వచ్చిందని, అందుకు ప్రతీకార చర్యగా పాక్ ప్రభుత్వం ఈ పని చేసిందని ఆ అసమ్మతి పత్రంలో వివరించాడు.

నందిదుర్గ్ గనిలో 60 వేలమంది హర్తాళ్

బోనస్ చెల్లింపును డిమాండ్ చేస్తూ

రాజమహేంద్రవరం, డిసెంబరు 22

బోనస్ బకాయిలను చెల్లించవలసిందిగా కోరుతూ మైసూరు రాష్ట్రంలోని నందిదుర్గ్ గనిలో పనిచేసే సిబ్బంది, కార్మికులు మొత్తం 60 వేల మంది నిన్న హర్తాళ్ చేశారు.

1962-63 సంవత్సరానికి చెల్లించవలసిన బోనస్ బకాయిని 63 64 సంవత్సరానికి చెల్లించవలసిన బోనస్‌లో కొంత భాగాన్ని తక్షణ చెల్లించాలని వీరు డిమాండు చేస్తున్నారు.

బంగారు గనిలో అల్లరుగున త్రవ్వి తీసే 74 మంది కార్మికులు బోనస్ చెల్లింపును డిమాండు చేస్తూ సోమవారంనుండి సమ్మె సాగిస్తున్నారు.

రిపబ్లికన్ పార్టీ కార్యాచరణ సమితి సమావేశం

జనవరి 2, 3, 4 తేదీల్లో జరుగుతుందని ప్రకటన

నాగపూర్, డిసెంబరు 22

దేశ వ్యాప్తంగా డిసెంబరు 8 నుండి రిపబ్లికన్ పార్టీ ప్రారంభించిన సత్యాగ్రహం గురించి సమీక్షించటానికి పార్టీ కేంద్ర కార్యాచరణ సమితి సమావేశం నాగపూర్‌లో జనవరి 2, 3 4 తేదీల్లో జరుగుతుందని నేడిక్కడ ప్రకటించారు.

ఈ సమావేశాలలో వివిధ ప్రాంతాలలోని సత్యాగ్రహ పరిస్థితిని పరిశీలించి తదనుగుణ కార్యక్రమాన్ని రూపొందిస్తారు.

హిందీ రచయిత మైథిలీశరణగుప్త అశాంతి మరణమునకు ఒంగోలు జిల్లాకా హిందీ ప్రేమీసమితి ఆధ్వర్యమున శ్రీ తుమని దయానంద్‌గారి అధ్యక్షతన సంతాప సభ జరిగినది.

కాంగోపై భద్రతాసంఘం చర్య

(1 వ పేజీ తరువాయి)

అయుధాలను అందిస్తున్నదన్న ఆరోపణను ఖండించాడు,అధారములేకుండా షోంబేప్రభుత్వం చేసిన ఈ ఏర్పాటును భద్రతాసమితి తిరస్కరించాలన్నాడు

ప్రస్తుతమూ, భవిష్యత్తులో కూడా కాంగోకు తమ దేశంమీదుగా విదేశీ ఆయుధాలు రవాణా కాకుండా నిరోధించాలనే సూడాన్ ప్రభుత్వం ఉద్దేశించిందన్నాడు.

నవంబరు 24 వ తేదీని స్టాని స్లీపై అమెరికా, బెల్జియం గాలిగుమ్మటం దళాలు దాడి జరపడం ఆఫ్రికా ఐక్యతా సంస్థ చేపట్టిన సత్కార్యానికి తీవ్రమైన ప్రతిబంధకాన్ని కల్పించి దని విమర్శించారు.

అమెరికా బెల్జియం దేశాలు జరిపిన ఈ హుకుంలు జరగలేదనుకొనే ఆఫ్రికా ఐక్యతా సంస్థ చేపట్టిన కృషిని కొనసాగించాలన్నాడు.

జెకోస్లొవేకియా ప్రతినిధి ప్రసంగం అనంతరం నేటి సమావేశం ముగిసింది. కాంగోపై చర్చ తిరిగి రేపు కొనసాగుతుంది.

కాంగోపై భద్రతాసంఘం చర్య

ఆఫ్రికాదేశాల విమర్శ

బరాస డిసెంబరు 21

కాంగో సమస్యపై భద్రతాసంఘ సమావేశంలో షోంబే ప్రభుత్వాన్ని సమర్థించినట్లే ఒక్క ఆఫ్రికాదేశం నైజీరియా మాత్రం ఈ దేశప్రతినిధి తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ దేశప్రతినిధి ఒకరైతే తీవ్రమైన భాషలో షోంబే ప్రభుత్వం కిరాయి సైనికులను పంపిస్తోందని ఆరోపించారు.

నైజీరియా సైబరిని సూడాన్ ప్రతినిధివిమర్శిస్తూ నైజీరియా ప్రతినిధి ఒంటిపిల్లి రాకాసిగా వ్యవహరిస్తోందన్నారు. నైజీరియా ప్రతినిధి అవమానకరం పాంతం దుష్టబుద్ధిగలదని విమర్శించారు సూడాన్‌లో అరబ్, నీగ్రో సమస్యలు ఉన్నాయంటూ నైజీరియా ప్రతినిధి చేసిన ఆరోపణలను తిరస్కరిస్తూ నైజీరియా ప్రతినిధి తనవిధంగా పేర్కొనడంద్వారా భద్రతా సంఘంలో జాతివివక్షను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించిందాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఈ ప్రతినిధి వలసవాదాన్ని, వలసవాదాన్ని కాపాడే కళ్ళతో చూస్తున్నాడని, ఇరువురుకు జాతి నగ్నస్వరూపం ఏమిటో తేటతెల్లమైందని అన్నారు.

కాంగోలో విదేశీసైనిక జోక్యాన్ని ఖండించాలి

భద్రతాసంఘానికి ఆఫ్రికా ఐక్యతాసంస్థ విజ్ఞప్తి

బరాస డిసెంబరు 21

కాంగోలో జాతీయ సామరస్యానికి కృషి చేస్తున్న ఆఫ్రికా ఐక్యతా సంస్థ కృషిని పమ్ము చేసిన విదేశీ సైనిక జోక్యాన్ని ఖండించ వలసినదిగా ఆఫ్రికా ఐక్యతా సంస్థ నేడు భద్రతా సంఘాన్ని కోరింది

కాంగో సమస్యపై భద్రతా సంఘం ప్రత్యేక సమావేశం జరుపుతున్న విషయం పాఠకులకు విదితమే.

ఆఫ్రికా ఐక్యతా సంస్థ చేసిన పై తీర్మానాన్ని సంస్థ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ మహమ్మద్ సాహ్నూన్ నేటి సాయంత్రం ఇక్కడ పత్రికల వారికి విడుదల చేశారు.

కాంగో సమస్యను ఆఫ్రికా దేశాలే పరిష్కరించుకోవాలని, ఈ సమస్యా పరిష్కారాన్ని పాడించే దుకు ఆఫ్రికా ఐక్యతా సంస్థకి దానికి సంబంధించిన రాష్ట్రాలన్నీ సహకరించాలని విపారను చేయవలసినదిగాకూడా ఈ తీర్మానం భద్రతా సంఘాన్ని కోరింది.

కాంగోలో విదేశీ జోక్యాన్ని తక్షణం అంతంచేయాలని ఈ తీర్మానం డిమాండ్ చేసింది. కాంగో సమస్యా పరిష్కారానికి ఆఫ్రికా ఐక్యతా సంస్థ కృషికి ప్రత్యేకించి లియోపాల్డ్‌విల్లే కాంగో, బ్రెజావిల్లే కాంగో దేశాలు సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

ఈ తీర్మానాన్ని బరాసలోని ఆఫ్రికా దేశాల ప్రతినిధులు భద్రతా సంఘానికి వివేదిస్తారు.

కేరళకు థాయ్‌లాండ్ బియ్యం

తిరువనంతపురం, డిసెంబరు 21

8500 టన్నుల థాయ్‌లాండ్ బియ్యంతో ఒక నౌక నేడు కోచిన్‌కు చేరుతుంది.

సవరణ

ఈ నెల 20 వ తేదీ ఆదివారం 'విశాలాంధ్ర' పంచిక రెండవ పేజీలో భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభకు పోలెండ్ కమ్యూనిస్టుపార్టీ పంపిన సందేశంలోని అతికి పేరాలో "సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల మధ్య ఐక్యత" అనే మాటలకు బదులు "సామ్రాజ్యవాద శక్తులమధ్య ఐక్యత" అన్న విధంగా పొరపాటు దొర్లింది. దీనిని పాఠకులు గమనించ ప్రార్థన. — (సం)

అణ్వాస్త్ర దాడినుండి రక్షణకు భారత్‌తో ఒప్పందం?

అమెరికా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు జపాన్ వార్తాపత్రికల ప్రకటన

టోక్యో, డిసెంబరు 21

అణ్వస్త్ర దాడి నుండి భారత, జపాన్ దేశాలను రక్షించడానికి ఆ దేశాలతో ఒప్పందం ఏర్పాటును గురించి అమెరికా పరిశీలిస్తున్నదని జపానులోని ప్రముఖ దిన పత్రికలు నేడు వార్తలు ప్రకటించారు.

ఈ వార్తలను వాషింగ్టన్‌లోని జపాన్ పత్రికా విలేకరులు సంపందారు.

భారతదేశానికి, జపాన్‌కు అణ్వస్త్ర దాడి నుండి రక్షణకు అమెరికా హామీయిచ్చే నిర్దిష్ట పథకాలేవీ అమెరికాకు లేవని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పినట్లు మరొక జపాన్ వార్తా పత్రిక ప్రకటించింది.

అయితే ఈ వార్తా పత్రికలు ప్రచురించిన విషయమై దృవపరచుకొనడానికి అమెరికా నుండి అదనపుసమాచారం అందవలసి వుందని జపాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నే డిక్కడ చెప్పారు.

జపాన్‌కు సంబంధించినంత వరకూ నూతన ఒప్పందం ఏర్పాటేమీ లేదని, ఎలాంటి దాడి జరిగినప్పటికీ తమను అమెరికా రక్షించడానికి లోగడ చేసుకొని ఉన్న రక్షణ ఒప్పందం 1970 వరకు అమలులోవుంటుందనియాయన అన్నారు. జపాన్‌లో ఇప్పుడున్న పరిస్థితుల్లో అణ్వస్త్రాలను తెచ్చి పెట్టడం దాలా ఎవమ సరిదూమాలకు దారితీస్తుందనికూడా ప్రతినిధి అన్నారు

ముతకబియ్యం సబ్సిడీ ధరల పెంపుదల

మద్రాసు, డిసెంబరు 20

చౌకదుకాణాలు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారానూ సబ్సిడీ ధరలకు అమ్మే ముతక బియ్యం రేటు కిలో 1 కి 10 పైసలు పెంచుతామని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నే డిక్కడ ప్రకటించారు

ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన ధరల దృష్ట్యా, ఈ 10 పైసలు పెరిగినా, సబ్సిడీ రేటుకు అమ్మే బియ్యం ధర బజారు ధర కంటే కిలోకు 10-15 పైసలు తక్కువగా వుంటుందన్నారు.

వ్యవసాయ వస్తువుల ధరల పరిశీలన కమిషన్ సిఫారసులు అందే వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలలో మార్పు వుండదని అన్నారు.

నవంబరు నుండే మద్రాసులో సబ్సిడీధరలకు బియ్యంసప్లయి చేయనుండవ, పెంచిన ఈ ధర మద్రాసుకు వర్తించదు

శాసనసభ శీతాకాల సమావేశసమీక్ష

ఆత్మసమర్థనకు లాయర్ సమాధానాలేగాని సంతృప్తికరంగాలేని మంత్రుల సంజాయిషీ

(విశాలాంధ్ర విశేషకరి)

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రధానాంశంగా చర్చించిన గత శాసనసభ సమావేశాన్ని సమీక్షిస్తూ, ఆహార సమస్యవంటి అత్యవసర సమస్యపైనకూడ మంత్రుల సాచివేత విధానం బట్టబయలు చేస్తూన్న శాసనసభా చర్చావిశేషాలను ఈవ్యాసం తెలుపుతూంది.—సం

ఆంధ్ర శాసన సభ శీతాకాల సమావేశం ఇటీవల ముగిసి ది. శాసనసభ చర్చల గురించి అనేక విమర్శలు, అభిప్రాయాలు వెలువడ్డాయి. కొందరు ప్రతిపక్షాలచే ప్రతిపాదింపబడిన విశ్వాస రాహిత్య తీర్మానంపై జరిగిన వాడనలు చర్చలు, బడ్జెట్‌పై సాధారణ చర్చలు, గవర్నరు ప్రసంగంపై చర్చలలాగా, కొన్ని లోటుపాటులను, లోపాలను చూపించినట్టులే వుండిగాని, పదకొండు మాదయినదైనా చేసిన ఆరోపణలు బలవత్తరమైనవి (కావనీ విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చలు, ఏవో కొన్ని మినహాయించి, వుండవలసినంత దార్ఢ్యతా యుతంగాలేవని అభిప్రాయం వెలిబుచ్చారు. మరి కొందరు విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదన వలితంగా, ప్రతిపక్షాలు తెచ్చిన విమర్శనలు త్రిప్పికొట్టడంలో ప్రభుత్వం జయం పొందినదని, ప్రభుత్వానికి కితాబులిచ్చారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తెచ్చిన ధార్మిక, ముఖ్యంగా వావిలాల గోపాలకృష్ణయ్యగారు చేసిన ఆరోపణలు ఎంత తీవ్రమైనవి అంటే దట్టంపు లావైన తుపాకి లాగా ఆఫోర్సు ముందుకు పోదానికిబదులు వెనక్కివచ్చిందని అన్నవారుకూడా వున్నారు.

అయితే వాస్తవం ఏమిటి? ప్రతిపక్షాలు తెచ్చిన విశ్వాసరాహిత్యతీర్మానం పర్యవసానం ఏమిటి? ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కాంగ్రెస్ మంత్రివర్గంమీద తీసుకురాబడిన వ్యవధరమైన విశ్వాసరాహిత్య తీర్మానం చాలా దార్ఢ్యతాయుతమైనది. బలవత్కారణములలో కూడుకొన్నది. కర్నూలు ఎసెంబ్లీలో 1954 లో ప్రతిపాదించబడిన విశ్వాస రాహిత్య తీర్మానంవలన, అప్పటి ప్రభుత్వం కరిగిపోతే, మొన్నటి విశ్వాస రాహిత్య తీర్మానంవలన కాంగ్రెస్ పాలకుల పరిపాలనాహక్కు నైతికంగా వతనంచెందింది. నీగు, విదియము, ఆత్మగౌరవము, పార్టీ ప్రతిష్ఠ గంగపాలైనా, శాసనసభలో సంఖ్యాబలం వున్నంతకాలము, ప్రజలలో విశ్వాసనశించినా, బూర్జువా ప్రజాస్వామికంలో పదవులకు మొదిగా అంటిపెట్టుకునే సాంప్రదాయం ఉన్నంతకాలం విశ్వాసరాహిత్య తీర్మానాలు,ఏవో కొన్ని ప్రత్యేక సందర్భాలలో తప్ప పాలించే ప్రయోజనం ఎక్కువ ఉండదు, కొన్ని సందర్భంలో ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వదర్పం, ప్రతికూలమైన లక్షణం పూర్తిగా పోగొట్టుకొని, ప్రజాస్వామ్యానికి ప్రజాక్షేమానికి నష్టకరంగా పరిణమించినప్పుడు ప్రభుత్వం, ప్రభుత్వపక్షం ఏవిధంగా ప్రజా వ్యతిరేకంగా తయారైందో ప్రజలముందు బట్టబయలు చేయడానికి రోడ్డు రుతాయి. పెట్టుబడిదారీవిధానంలో, అందులోను బూర్జువా ప్రజాస్వామికంలో ఎన్నికలు అయిన తరువాత అయిదేండ్ల పరకు అధికార అందత్వంతోమూసుకుపోయినకండ్లను, ప్రజల ఇక్కట్లను చూడడానికి తెరిపిందడం ప్రతిపక్షం కత్యం, ఒకోసారి అది సాధ్యంకాకపోయినా ప్రజల బాధలగురించి ప్రభుత్వం కళ్ళుమూసుకు కూర్చుంది అని ప్రతిపక్షం బుటువంటి విశ్వాస రాహిత్య తీర్మానాలవలన ప్రజల భ్రమలు పోగొట్టి ప్రభుత్వ నాయకుల బరిరాంద స్థితిని తెలియచేయడానికి ఉపకరిస్తాయి. మొన్న ప్రతిపక్షాలు, ఉమ్మడిగా ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం ఈ వనిని బాగా మనంగా నిర్వర్తించింది.

ప్రభుత్వం ముద్దాయిలాగా బోనులో నిలబడి ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలు నిరాధారాలు అని రుజువు చేయలేకపోయింది. ఏదోలాయదు మరకచేసీతో తనను గడ్డెక్కిస్తారన్న ఆశతో ఎలాగ నిందితుడు ఎదురు చూస్తాడో, అలాగే కాంగ్రెసు బెంచీలమీద కూర్చున్న సభ్యులు, మిత్రులతోసహా ముఖ్యమంత్రి ఉపన్యాసం తమద ఆశలు పెట్టుకుని కూర్చున్నారు. మొదటి ముద్దాయి అహోరమ-త్రిశ్రీలరామరెడ్డి, రెండవ ముద్దాయి పల్లికొఠాహత్యలు శ్రీఆనం చెంచు సర్వారెడ్డి, పంతాయి సీలు చెప్పుకున్న తరువాత కూడా, ప్రభుత్వం యింకా బయటపడే సూచనలేదు. ముఖ్యమంత్రి అసలైన క్రిమినల్ లాయరుగా, నేరం జరిగిందో లేదో దర్శించకుండా కోషిని శేషలం పర్కమ్ సైన్సియల్ ఎవిడెన్సు మీద శిక్షించడం అన్యాయమని, ఆ సందర్భంలో బెనిఫిట్ ఆఫ్ డౌట్ ముద్దాయికి చెందటం న్యాయమని, శేసుమకొట్టివేయించుకోగలిగారు.

మంత్రుల మీద ఆరోపణలకు ప్రత్యక్ష జవాబు శేషలం ఎవరికి సాధ్యం?

మంత్రి బలరామరెడ్డిగారు విజయవాడ చేసిన మిల్లర్లతో సంప్రతింపులు జరిపిన తరువాత, అంతకు ముందు కలెక్టరు నిర్ణయించిన బియ్యం ధర కిలో 80 పైసలు అయితే, దాన్ని 84 పైసలు పెంచినమాట ముఖ్యమ త్రి కాదనలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం వంద దార బస్తా ఒక్కింటికి రు. 2 లాభం నిర్ణయిస్తే, హైదాబాదు కలెక్టరు దాన్ని రు. 2 ల 75 పైసలకు పెంచడం కాదనగలరా? ఇలాంటి దృష్టాంతరాలు పెట్టుకుని, ధరల పెంపకానికి, ప్రభుత్వానిది దార్ఢ్యత లేదనగలరా?

గుంతకల్లులో ధాన్యం తమకి అమ్మకుండా యితర ప్రదేశాలకు దొంగదాటుగా తరలిపోతుందేమోనన్న దాదతో ధాన్యం అమ్మింపి తమ ఆకలి బాధను తీర్చమన్న మీద ప్రజా పీకం మీద తుపాకులు కాల్చిన ప్రభుత్వం కాల్పులు జరిగిన మరునాడు ఈ ధాన్యాన్ని యితర రాష్ట్రాలకు ఎగుమతి చెయ్యడానికి పోలీసు రక్షణ యివ్వలేదని అసెంబ్లీలో ఎందుకు నిరాకరించలేదు? మంగళగిరిలో, యింకా యితర చోట్ల ధాన్యం దొంగదాటుగా రవాణా చేస్తున్నవారిని ఎఱలుపటుకొని ప్రభుత్వ అధికార్లు అప్పజెప్పితే, ఏదర్యా ఎందుకు తీసుకోలేదని అడిగితే జవాబు ఎందుకులేదు? దీని తాత్పర్యం ప్రభుత్వ నాయకులకు, ప్రభుత్వ పార్టీకి, మిల్లర్లకు, దొంగ మార్కెట్టుదార్లకు, బోకు వ్యాపారులకు, వున్న సన్నిహిత సంబంధబాంధవ్యాలు కాదా అంటే అవి సవాళ్ళలోను బూకరి పుతోను, జవాబుచెబితే తీరిపోదు.

మార్కాపురంలోను, గుంతకల్లులోను జరిగిన పోలీసు కాల్పులకు పై న్యాయ విచారణ అవసరాన్ని ప్రభుత్వం ఎందుకు వెనుదీయవలసి వచ్చింది?

పబ్లిక్ జీవిత మంత్రి ప్రమోషన్లలోనూ, ఉద్యోగ నియామకాల్లోను, అక్రితపక్షపాతం, బంధుప్రీతి చూపిస్తున్నారని ఆరోపణచేస్తే సుబ్బారెడ్డిగారి జవాబు ఏమిటి? పని నేర్పరితనం. నైపుణ్యం బట్టి ఒక్కొక్కప్పుడు జూనియర్లను నియమించవలసి వస్తుందని, శేషలం సీనియారిటీనిబట్టి పోకూడదన్న సాధారణ సూత్రం వల్లించారేగాని, ఈ నియామకాలు ఒకఆనవికార విధారణకమిటీముందు పెట్టి అని నిరూపణచే అని రుజువు చేయగలనన్న ధీమా ఎందుకు లేకపోయింది. ఈ ప్రమోషన్లు నాకు సంబంధంలేవని, మంత్రిగారు అత్మసంతృప్తి చెందవచ్చుగాని వద్దించేవాడు మన వాడయితే వంక్తికి అంటేగ్గ కూర్చోవున్న పామెతను మాత్రం ప్రజల ఆలోచనలోనికి రాకుండా చెయ్యలేరు.

ఇంక ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాలసిద్ధాంత విభేధాలమధ్య కొంత రగడ లేవదిని తమ సభ్యుల గడుపుకుందామనుకున్నారు గాని, వారు ఆశించినమేరకు ఉండుదూ కృతకృత్యులు కాలేక పోయారు. ఎందుచేతనంటే, కాంగ్రెసు వాదనంతా మొదటినుండీ, అటు కమ్యూనిస్టు చెప్పినది సరికాదని, తమ పక్షమే సరియైనది అని కాని, ఏదైతే సరియైన విధానం అని కాంగ్రెస్ చెప్పిందో ఆ విధానం విపలం అయిందని ప్రతిపక్షం ఆరోపణ. దానికి ముఖ్యమంత్రి జవాబు శేంద్రం మేం పద్దని అంటున్నా దక్షణమండలివిర్పాటుచేసి పైరాష్ట్రాల వారికి ఇక్కడ వ్యేరుగా ఎక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుక్కోనిచ్చింది. పై రాష్ట్రాల వారు ధరలను అదుపులో పెట్టలేక పోయారని యితరులుమీద నెట్టారు.

అయితే యితర రాష్ట్రాలోను, కేంద్రంలోను వున్నవి కాంగ్రెస్ ప్రభుత్వాలే అందుచేత కాంగ్రెసుదే ప్రస్తుత ఆహార సంక్షోభానికి కారణం అని ఆయన ఒప్పుకొన్నా లేకపోయినా తేలిపోయింది.

అలాగే పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల, నియామకంపై వచ్చిన ఆరోపణలను గాని, రాజకీయ వ్యక్తులను న్యాయమార్గంగా నియమించబడ్డ ఉద్యోగాలపైగాని, ముఖ్యమంత్రిగారు ఖండించుమంచు ఏమీ చెప్పలేదనే అనారి.

అందుచేత బూకరికపు, దబాయింపు, రాజకీయ ఉతురత మినహాయిస్తే, విశ్వాస రాహిత్య తీర్మానం సందర్భంగా వచ్చిన ఆరోపణలకు వేటికి, ప్రభుత్వం సరియైన సమాధానం ఇవ్వలేక పోయిందని తేలిపోయింది.

నాల్గవ ప్రణాళిక

విశ్వాస రాహిత్య తీర్మానం తరువాత, ప్రధానమైన దర్శనాల్గవ ప్రణాళిక ముసాయిదాపై జరిగింది. ఈ సందర్భంలో, ఒకటి రెండు, మూడవ ప్రణాళికలు సాధించిన ఫలితాలమీద కొంత సమీక్ష జరగడం సహజమే. అయితే కాంగ్రెస్ సభ్యులతో సహాఅందరూ చెప్పిందేమిటంటే, ప్రణాళికలో అనుకొన్న లక్ష్యాలు సాధించబడలేదని, మన రాష్ట్రం మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఒక ప్రణాళికా కాలం వెనుకబడి వున్నదనీ అందరూ అంగీకరించిన విషయం. నాల్గవ ప్రణాళిక ముసాయిదా మీద దర్శ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చేసిన గిచ్చున్నర ఉపన్యాసం ప్రత్యేకంగా పేర్కొన దగినది.

మొదటి ప్రణాళికలో విద్యుచ్ఛక్తి విషయంలో కనబరచిన శ్రద్ధ అసక్తి రెండవ ప్రణాళికలో కొంతవరకు దిగజారి పోయి మూడవ ప్రణాళికా కాలంలో అసలు శేషలం మృగ్యం అయిపోయాయంటే అతిశయోక్తికాదు.

విద్యుచ్ఛక్తిమీద అశ్రద్ధ వహించడానికి కారణం ముఖ్యంగా ప్రభుత్వపార్టీ నాయకుల మనస్తత్వం. అది శేషలం వ్యవహారిక మనస్తత్వం. ఈ మనస్తత్వమే మనరాష్ట్రం పారిశ్రామికవంతంగా చేయడానికి తీసుకోవలసిన ప్రాథమిక చర్యలుకూడా తీసుకు పోవడానికి కారణం. అందుకే పరిశ్రమలకు అత్యంతఅవసరమైన, విద్యుచ్ఛక్తినిరాష్ట్రంలో ఉత్పత్తి చేసుకోడానికి తీసుకోవలసిన చర్యలు తీసుకోక పోవడం అయితే ప్రభుత్వ ప్రణాళికా కదనలో కనిపించిన ఈ ప్రధానమైన లోపం నాల్గవ ప్రణాళికలో సహితం లోపంగానే వుండి పోయిందని చదువు సభ్యులు పేర్కొన్నారు. అర్థికమంత్రి ఈ లోపం ప్రభుత్వం గమనించిందని, దానిని మనస్సులో వుంచుకుంటు దని, తమ ముగింపు ఉపన్యాసంలో అన్నారు గాని, ప్రభుత్వం ఈ లోపాన్ని అధిగమించగలదన్న ఆశ మాత్రం ఎవ్వరికీ కలుగలేదు కారణం, నాల్గవ ప్రణాళికా కాలంలో మూడవ ప్రణాళికా కాలంలో ప్రారంభించబడిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మాత్రం పూర్తికాగల ఆశ వుంది అంటే అదనంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయ్యే ఆశలేదు మూడవ ప్రణాళికాకాలంలోచేసుకున్న విద్యుత్ ప్రణాళికలు మూడవ ప్రణాళికలో అవసరాలకి, అనుకున్న పరిశ్రమలను తెచ్చినట్లయితే దాదు, మరి నాల్గవ ప్రణాళికలో పెట్టుకున్న పరిశ్రమల సంగతి ఏమిటి? ఇవి చాలా సూచిస్తాయి. ఇప్పటికన్నుడే మద్రాసు రాష్ట్రం 1000 మెగావాట్ల ఉత్పత్తి చేసుకుంటూవుంది. నాల్గవప్రణాళికా కాలానికి దానిని యించుమించు రెట్టింపు చేసుకోగలదు, వారికి అలు విద్యుత్కేంద్రం పోయే అవకాశం వుందని మర్చిపోకూడదు. మనందరికి నాల్గవ ప్రణాళికాంతానికి, మన విద్యుచ్ఛక్తి 1000 మెగావాట్లలోపే వుంటుంది అలాంటప్పుడు కేంద్రంపెట్టే పరిశ్రమలు అటు పొంప్రదాయంగాని, ఒక నిర్ధిష్టమైన విజంధనగాని రూపొందించవలసిన అవసరం వుంది. లేకపోతే, మంత్రులు తమ కిష్టంలేకపోయినా, తమల్ని ఉబ్బించిపెట్టే సమాదారాన్ని అయినా ప్రజా శ్రేయస్సుకు మంచిదికాదని,జవాబుచెప్పడంమానెయ్యొచ్చు.

ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మిగారు, హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్‌గార్లను స్పీకరు మందలించాడు వారిచ్చిన సమాదారం ఎన్నడూ సమగ్రంగా వుండదు. మరివాడు రోజూ మందలింపబడుతున్నా, వారు మరికొంచెం ఎందుకు శ్రద్ధవహించరో లేకపోతే, వారికింద వున్న అధికార్లకుకూడా ఆ మంత్రులు అంటే అంతచులకనో బోధపడదు

మంత్రి ఒకమాటు సభలో మందలింపబడితే అది పత్రికలవారికి "న్యూస్" రోజుఅవుతుంది. కాని రోజూ అదేవని జరిగే పత్రికలవారికికూడా "న్యూస్" విలువ పోతున్నది.

మరో విశేషం, మన విద్యుదు రవనిలో లోపమాయిస్తంగా వున్నా మంత్రులు, తామున్నట్టిన కుందేలుకు మూడే కాళ్ళని వాదించడం. ఉదాహరణకి బోధన శాసదానవిద్యు ఈ విద్యు ఆశయాలలోగాని, లక్ష్యంలోగాని, ప్రతిపక్ష సభ్యులకి అట్టే పట్టింపు వున్నట్లు కనబడలేదుగాని, విద్యులోని అనేకక్లాజులు దారాలోపభూయిస్తంగా రచింపబడ్డాయి. మంత్రిగారు కూడా దాల్చా సందర్భాలలో ప్రతిపక్ష సభ్యులు చూపించినలోపాలు సబబుగా వున్నాయని, ఇతే అని అంగీకరిస్తే తిరిగివిద్యు కౌన్సిల్‌కుపోవలసి వస్తుందని, అవసరముంటే వచ్చే సమావేశంలోనో, తరువాతనో సవరణలుతీసుకురావచ్చునని అన్నారు.

అసలు ఈవాదన అంగీకరిస్తే ఎగువసభ, దిగువసభ అని రెండుసభలు వుండటమే అనవసరం. ఎందుకంటే ఎగువ సభను ఏర్పాటు చేయడంలో ప్రధానోద్దేశ్యం క్రింద సభ ఏమైనా పొరపాట్లు జరిగితే ఎగువ సభలో దట్టంకాక పూర్వమే సవరించడానికి అవకాశం వుంటుందని. అలాగే ఎగువసభలో ఏమైనా పొరపాట్లు జరిగితే క్రిందసభలో సవరించే అవకాశం హక్కువుంది. కాని, కాలయాపన జరుగుతుందన్న మిషతో లోపాలు సవరించి వివరించకుండా పోతే, అసలు రెండు సభలు ఏర్పాటుకు మూలసూత్రమునే వమ్ముచేయడం అవుతుంది. అందుచేత యిక ముందైనా, తెలియకుండా పొరపాట్లుచేస్తే, ఎవ్వరూ కాదనలేదు కాని తెలిసి తెలిసి, పొరపాట్లుచేస్తే అది శాసనసభకేగాని. సభ్యులకు గాని గౌరవప్రదం కాదు.

అష్టకష్టాలపాలైన ప్రజల గోడును తెల్పడమే అవిశ్వాసతీర్మానోద్దేశం

జొన్నల ధర పెరిగి, పనులు లేక రాయలసీమ ప్రజలు పడుతున్న అవస్థలు; బోకు వర్తకుల స్వైరవిహారం

శాసనసభలో విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చ సందర్భములో మార్కాపురం గుంతకల్లు పట్టణాల్లో జరిగిన పోలీసు కాల్పులను సమర్థిస్తూ మంత్రులు చేసిన ప్రసంగాల ధోరణి చూస్తే ఈ సమస్యలపై ప్రభుత్వం తన దార్ఢ్యతను విస్మరించి చేతులు దులుపుకున్నట్లు తోస్తుంది. ఇది మిక్కిలి శోచనీయం.

ప్రభుత్వం వివిధ సమస్యలపై ముఖ్యంగా ఆహారసమస్యపై ఏవిధంగా వివలమైందీ స్పష్టం చెయ్యడానికే ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం తెచ్చాయి. కాని ప్రభుత్వం ఇందుకల్ల వదిలిపోతుందనే దృష్టితో కాదనేది అందరూ అంగీకరించే అంశమే.

దక్షిణ రాష్ట్రాలను ఒకే ఆహారమండలంగా ఏర్పాటుచేసి అందులో భాగంగా ఆంధ్రనుండి ధాన్యం సప్లయిచేస్తే ఈ రాష్ట్రంలో కూడ ధరలు పెరుగుతాయనేది ప్రభుత్వం గుర్తించింది. కాని ప్రభుత్వం గమనించనది అంశం మరొకటుంది. ఆంధ్రప్రదేశ్‌లో నిరంతరం క్షామానికి గురియవుతున్న రాయలసీమ మిగులు

శ్రీ పోచన రామిరెడ్డి

(కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు)

ప్రాంతం కాదు గదా? అనంతపురంజిల్లా తీవ్రమయిన కరువుతో ఈనాటికి పీడించబడుతూనేవుంది కర్నూలుజిల్లాలో దాలవెనుకబడిన మార్కాపురం తాలూకాలో ఏర్పడిన కరువు వలితంగా గత సంవత్సరం 75 గ్రామాలకు శిస్తు రెమిషన్ ఇవ్వబడింది. ఈ లాంటి ప్రాంతాల్లో ధరల పెరుగుదల వల్ల ఆహార పరిస్థితి ఇంకా విషమంగా తయారౌతుందనేది ప్రభుత్వం గమనించి వుండాల్సింది. జూన్ నెల నుండి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రాయలసీమలో ఎక్కువ మంది వాడే జొన్నల ధర, బియ్యం ధరలకంటే వేగంగా పెరిగిపోయింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఇక్కడినుండి వర్కిటు ద్వారా గుంటూరు, విజయవాడ లాంటి మిగులు ప్రాంతాలనుండి బియ్యం తెచ్చుకొనుటకు ఇక్కడి బోకు వర్తకులకు సాధ్యంకాలేదు. ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు బస్తా 1.కి రు3.00లు హెచ్చురేటు. లారీ 1.కి రు 30.00 లు అక్కడి సివిల్ సప్లయి అధికారులు సర్లకు ముడుపు చెల్లిస్తే తప్ప యిక్కడికి బియ్యం రాకడం అరుదైందని ఇక్కడి వర్తకులు బాహాటంగా చెప్పారు. ఈ విధంగా తెచ్చుకున్నామనే బియ్యమూ, దొంగదాటుగా దిగుమతిచేసుకున్న బియ్యమూ స్థానికంగా కొని స్టాకు చేసుకున్నవడుకూ, ఇక్కడి బోకు వర్తకులు విల్వచేసి అత్యాశతో అంతులేకు దాదరలను మరింత పెంచివేశారు. స్థానిక సివిల్ సప్లయి అధికార్లు ఈ ధరలను అదుపులోకి తేలేకపోవడానికి కారణం వారికి వీరికి వున్న సంబంధమే నేనేది బహిరంగ రహస్యం.

కర్నూలుజిల్లాలో తక్కువ చౌకడిపోలు

రాయలసీమలోని జిల్లాకలెక్టర్లు అంతకు ముందు చౌకడిపోలు తెరిపిస్తామని చేసిన వాగ్దానాలు ఆచరణలో విపలమైనవి. అనంతపురం జిల్లాలో చౌకడిపోలలో ధాన్యం దొరకడంలేదని అక్కడి ప్రజాప్రతినిధులు మంత్రులకు విన్నవించుకున్నారు, కర్నూలుజిల్లాలో 40 చౌకడిపోలన్నారు. అందులు 10 కంటె ఎక్కువ తెరుచలేదన్నారు. మార్కాపురానికి అయిదుమన్నారు. కాని గుండుసున్నా అయింది. కడప, చిత్తూరు జిల్లాలలో కూడ ఇదే పరిస్థితి. ప్రభుత్వం నుండి గాని వర్తకులనుండిగాని ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు బియ్యం దొరకడం శూన్యమైంది. ఇందువల్ల ప్రజల్లో ఆందోళన రాకతప్పలేదు ప్రభుత్వం ధరలను తగ్గించడానికి తీసుకున్న దర్యాప విపలమైనవి, కాని మంత్రి

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సభలు

విజయవాడ డిసెంబరు 17

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ విజయవాడ పబ్లిక్ ఇంగ్లీష్‌స్కూలులో మొన్న సాయంత్రం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీ కొడాలి రామోపరయ్యగారి అధ్యక్షతన జరిగింది పలువురు వక్తలు శ్రీరాములుగారి త్యాగనిరతిని కొనియాడారు.

పోడూరులో

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా డిసెంబరు 15 వ తేదీన పోడూరు నేతాజీ బాల సంఘం బాలలు ఆరోజు జరుగుచున్న కార్యక్రమములు అనివేసి 3 నిమిషములు మౌనం వహించారు.

డా॥ రాజారావు అకాడమీ "సీతారామరాజు" నాటకం

మద్రాసు, డిసెంబరు 21

మద్రాసు "డా॥ రాజారావు అర్థఅకాడమీ" వారు "అల్లూరి సీతారామరాజు" నాటకాన్ని శ్రీ ఎస్. ఎస్. కాకరాల అధ్వర్యంలో జనవరి నుంచి ప్రదర్శనకు సిద్ధం చేయడంకోసం సర్వసన్నాహాలుచేసుకుంటున్నారు సన్నాహకసభకు నటీనటులు సాంకేతిక నిపుణులూ వచ్చారు. జనవరి నెలకు నాటకం సిద్ధమవుతుంది.

సంతమాగులూరు గ్రామ కమ్యూనిస్టు సమావేశం

సంతమాగులూరు, డిసెంబరు 20

గుంటూరుజిల్లా సంతమాగులూరు గ్రామ కమ్యూనిస్టులకు సమావేశం 18 వ తేదీన జరిగింది. 18 మంది సభ్యులు ఇక్కడ సభ్యులుగా చేరారు. శ్రీ అవ్వం లక్ష్మిరెడ్డి నాయకత్వాన ఈ సమావేశం జరిగింది.

సమావేశంలో పార్టీ విరాళ రు. 57 లు వసూలు అయింది.

సుల్లా రోడ్డు స్టేషనులో ప్యాసింజరు హాల్టు

కలకత్తా, డిసెంబరు 20

పూరీ - హైదరాబాదు ప్యాసింజరు (నెం. 43 అప్) 1984 డిసెంబరు 15 వ తేదీ మొదలుకొని సుల్లా రోడ్డు స్టేషనులో సాయంత్రం 5 గం॥ల 18 నిమిషాలకు ఒక నిముషంపాటు ప్రజాసౌకర్యార్థం ఆగుతుంది ఇప్పటివరకు సుల్లా రోడ్డు స్టేషనులో యివ్వబడిన బుర్దారోడు - వాల్తేరు ప్యాసింజరు (నె. 326 అప్) యొక్క హాల్టు ఆ తేదీ నుండి తీసివేయబడింది.

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

'అతివాద' కమ్యూనిజం ఒక బాలారిష్టం—లెనిన్	రు. 0-60
సామ్రాజ్యవాదం: పెట్టుబడిదారీ విధానపు అత్యున్నతదశ-వి. ఐ. లెనిన్	1-00
సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం	0-20
అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందంపై సోవియట్ ప్రభుత్వ ప్రకటన (1963 ఆగస్టు 3)	0-05
అణ్వస్త్రాల వ్యాప్తిని అరికట్టడమే సోవియట్ శాంతి విధానపు మూలసూత్రం (1963 ఆగస్టు 31)	0-20
ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సంఘీభావంకొరకు సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ పోరాటం—ఎం. ఎ. సుస్లోవ్	0-25
సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ బహిరంగలేఖ	0-20
సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ చరిత్ర	2-00
మార్క్సిజం - లెనినిజం మూలసూత్రాలు:	
గతితార్కిక భౌతికవాదం	2-80
చారిత్రక భౌతికవాదం	2-40
పెట్టుబడిదారీ విధానపు అర్థశాస్త్రము	2-40
సిద్ధాంతం - ఎత్తుగడలు	2-25
20 వ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం—ఆ వార్గా	1-00
చైనా కమ్యూనిస్టుపార్టీలోని, పార్టీ జీవితంలోని కొన్నిహంగులు	0-15
మార్క్సిజం - లెనినిజం: సకల దేశాల కమ్యూనిస్టులకు అంతర్జాతీయోపదేశం	0-15
సోవలిజం: వర్తమానం, భవిష్యత్తు—మెమేజాన్	0-13

పోస్టేజి అదనం ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాద్.

Admark-64

చార్ మినార్ ప్రపంచములో

అత్యధికముగా అమ్మకమగుచున్న

సిగరెట్లలో ఒకటి! ఎందుచేత?

కారణం వజీరు సుల్తాన్

ఈ ప్రశ్న చార్‌మినార్‌ను కాల్చేవారినెవరినైన అడగండి "దాని సువాసనవల్ల" అని సమాధానం వస్తుంది. ఈ సువాసన, అద్వితీయమైన రుచిని ఈ చార్‌మినార్‌లోనికి తేగలిగినదెవరు?

వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్‌లో అందుకు అంకితమైన నిపుణులు అగ్నేయాసియాలో పెద్దదైన ఆ పేక్టరీలో సాంప్రదాయకమైన పద్ధతులు, నూతన విజ్ఞానముతో మిశ్రమం అవుతాయి. అసమానమైన రుచి, చార్‌మినార్ కోసం ప్రత్యేకంగా అతిప్పుడ్డి గావింపబడిన పొగాకుతోనే ప్రారంభం అవుతుంది. సమ్మేళనం పరిపక్వంపొంది, ఎన్నుకోబడిన పొగాకును ప్రవీణులైనవారు జాగ్రత్తగా మిశ్రమం చేయుదురు. తరువాత చార్‌మినార్‌కు ప్రత్యేకమైన అడపపు విధానం. అద్వితీయమైన పరిమళాన్ని, పొటలేని రుచిని కలుగజేయును ప్రపంచమంతటా అమ్మకంలో అగ్రస్థానమందుంచబడిన చార్‌మినార్ సిగరెట్లు నెలకు కొంటై కోట్ల తయారవుతున్నాయి.

చార్‌మినార్ వంటిది వేరొకటి లేదు—భారతదేశంలో ఘనమైన సిగరెట్.

THE VAZIR SULTAN TOBACCO CO. LTD. HYDERABAD DECCAN

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్,

భారతదేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు!

రేడియో

గురువారం, డిసెంబరు 24
శక 1886 ★ సంచిక 2

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6-40 అం. వా. 6-45వ క్షిరంజని ప్రార్థన గీతాలు; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 కడంబరి; 7-30 నాదస్వరం; 8-00 అం. వా; 8-15 ప్రాంజలి; 8-30 ఎమ్. బాలమురళీకృష్ణ. 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైదా. రిలే; 1-00 నాదస్వరం; 1-30 వాద్య సంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 వస్తుతాళము. 6-20 గ్రామస్థులకు. 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు; 7-30 మ. రిలే; 8-30 ఫీ. రిలే; 8-45 లలితసంగీతం; 8-55 వస్తుతాళం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 నిరామ సంగీతం; 9-30 'పెట్లదవ్వుడు' (నాటిక) హిందీమాతృక: మదుకర్ గంగాధర్, తెలుగు: ఎం. ఏచ్చేశ్వరరావు; 10-30 ఆం. వా; 10 35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 వ క్షిరంజని. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం. 7-30 ఉ. ఎస్. బాలసుబ్రహ్మణ్యం. 7-45 సంగీతశిక్షణ. 8-00 అం. వా; 8-15 వి. వలె. 8-30 వి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు 1-00 స్త్రీలకు (ఉర్దు); 1-30 చిత్రసీమ; 1-40 హిం. వా. 1-50 తె. వా; 2-00 నుగంపంగీత్; 2-10 ఉ.వా; 2-20 మందోలిన్ వదన్; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 వస్తుతాళము. 6-20 హైం. వి. వలె; 7-00 తె. వా; 7-15 హైం. వి. వలె; 8-30 ఫీ. రిలే; 8-45 క్రిస్మస్ గీతాలు; 8-55 వస్తుతాళం; 9-00 అం. వా; 9-15 ఉ. వా 9-30 అవిలభారత నాటక కార్యక్రమము - 'మదనం' గుజరాతీమూలం: తమాషిన్ గాంధీ, హిందీ: బకుల్ రచాల్, తెలుగు: రావి కొండ నరసింహమూర్తి (వి. వి.); 10-30 అం. వా; 10-35 హైం. వి. వలె; 11-00 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

385.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-30 నుండి రాత్రి 9-30 వరకు

99.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైం.ఎ.వలె; 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

8-00 హైం. ఎ వలె; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైద్రాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హైం ఎ. వలె; 1-00 సాకాల సాహితీదేవి; 1-30 హైం. ఎ. వలె; 2-10 సాకాల సాహితీదేవి; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హైం. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మ. రిలే, 8.55 హైం. ఎ. వలె. 9-15 ఆంగ్లమున; 9-30 మ. రిలే; 10-30 హైం. ఎ. వలె; 10.35 హైం. ఎ. వలె; 11-00 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా; 6-45 మంగళ గానం; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి. 7-30 వయోలిన్; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 సమాప్తి.

1-00 సి. మువిరత్నము; 1 30 అం. వా; 1-40 గీత మంజరి; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 ప్రాంతీయ తెలుగిగీ. 6-20 వాతావరణ మార్పిడి. స్థానిక ప్రకటనలు ఆంగ్లం; 6-30 కార్యక్రమ వివరణ- తమిళం; 6-35 సంగీతోత్సవం (మద్రాస్‌నగరంలో జరిగిన సంగీతచేలమంది కొన్ని ఎట్టాలు); 7-00 తె. వా; 7-15 సంగీతోత్సవం. 8-50 తుంగా పార్లమెంట్; 8-55 వస్తు తాళం; 9-00 అం. వా. 9-15 ఆంగ్లమున; 9-25 సంగీతోత్సవం; 10-30 అం. వా. 10-35 సంగీతోత్సవం; 11-00 సమాప్తి - జన గణ మన.

నెల్లూరుజిల్లా రాపూరు గ్రామం జిల్లాపరిషత్ హైస్కూల్‌లో శ్రీ కొండవనేని రామయ్య ప్రజాయురుగారి అధ్యక్షతన ప్రాంతీయ ఇ. డి. ఉద్యోగుల సమావేశం జరిగింది. కార్యదర్శి శ్రీ ఎస్. జయరాంగారు ఒకేస్పాలో జరిగిన అఖిలభారత. ఇ. డి. ఉద్యోగుల మహాసభలను గురించి వివరించారు.

లోక్‌సభలో

బంగారు కంట్రోల్ బిల్లును సమర్థిస్తూ బి. జి. కె. ప్రసంగం

చర్చను వాయిదావేయాలన్న ప్రతిపాదన ఓటమి

న్యూఢిల్లీ, డిసెంబరు 21

జాయింట్ కమిటీ నివేదిక ననుసరించి బంగారు కంట్రోల్ బిల్లుపై నేడు లోక్‌సభలో చర్చ జరిగినప్పుడు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి బంగారు కంట్రోలు చర్యలను సమర్థించారు.

14 క్యారెట్లకోసే ఆభరణాలు చేయాలనే నిబంధన అమలులో వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అయితే బిల్లులో కొన్ని సవరణలను చేయటానికి ఆయన అంగీకరించారు. దానిలో ఒకటి స్వర్ణకారుని వద్ద ఆభరణాలు చేసేప్పుడు 100 గ్రాముల కన్నా బంగారం మించి ఉండకూడదనే నిబంధన. క్రొత్త సవరణవల్ల ఇంకా కొంత అధికంగా బంగారం స్వర్ణకారులవద్ద వుంచుకోవచ్చు. వీటిని వీర్చరుతుంది. స్వర్ణకారులవద్ద ఉండవలసిన లెక్కలనుకూడా తగ్గించే సూచన తనకు చేశారని, అందుకు తానుఅంగీకరించగలనని ఆయన అన్నారు. ప్రజలవద్ద పరిమితి విధించబడిన మొత్తంకంటే తక్కువ బంగారం ఉన్నప్పుడు, ఆ బంగారాన్ని అమ్మకానికి దుకుకొని, కుదువ పెట్టుకు నేందుకు అవకాశాలు కల్పించాలనే మరోసూచనను తాను అమోదిస్తున్నానని ఆయన అన్నారు.

జాయింట్ కమిటీ నివేదికలో చేర్చబడిన 'అత్యంతర వస్తువులు' విమర్శకు సమాధానం చెప్పటానికి శ్రీ టి.టి. కె. నేటి సమావేశంలో ఎక్కువ కాలాన్ని వినియోగించారు.

14 క్యారెట్ల నిబంధనను తొలగించిన పక్షంలో, బంగారానికి గిరాకీ ప్రభావం వసేళ పెట్టబడి నాణ్యతకోసం సాగుతుందనిఆర్థికమంత్రిఅన్నారు

ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి బంగారంపై గుత్తాధిపత్యం ఏర్పడుతుందనే శ్రీ మసానీ వాదనను ఆర్థిక మంత్రి విరాకరించారు. వైవేటు వ్యక్తుల ఆభరణాలను స్వాధీనం చేసుకోటానికి ఈబిల్లు రూపొందించబడలేదు. ప్రజలు తమ వద్దనున్న ఆభరణాలనుగాని, బంగారాన్నిగాని తమవద్దనే వుంచుకోవచ్చు. అయితేఉన్న వరకల్లా వీటిలోనే పరిమితి మించిన బంగారం ఉన్నవారు ప్రభుత్వానికి తమ వద్దనున్న బంగారం వివరాలను తెలియ జేయవలసివుంటుంది. అని ఆయన అన్నారు.

బంగారాన్నిదిగుమతిచేసుకోవాలన్నదానిని ఆభరణాలే సాధ్యం కాని విషయమని ఆర్థిక మంత్రి అన్నారు.

వ్యక్తుల వద్దనుండే బంగారంపై గరిష్ఠ పరిమితిని నిర్ణయించటంవల్ల పరిపాలనలో చిక్కులు ఏర్పడతాయని, వ్యక్తులను పీడించే ధోరణికి దారితీస్తుందని ఆర్థిక మంత్రిఅన్నారు

బంగారు ధరలను ఆదుపులో వుంచటానికి ఒక దృఢమైన కార్పొరేషన్‌ను నెలకొల్పటం కూడా ఆభరణాలలో సాధ్యంకాని సూచన అని ఆయన అన్నారు.

జాయింట్ కమిటీ బిల్లులో అనేక రాగాలను మెరుగుపరుస్తూ సూచనలు చేసిందని ఆర్థిక మంత్రి అన్నారు.

దేశ రక్షణ దృష్టా నున్నపరిస్థితి సర్టిఫికెట్లను పొందేందుకు స్వర్ణకారులు ఈ సంవత్సరం మార్చి 1 నాటికి దరఖాస్తులు పెట్టుకోవలసి వుంటుంది. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో తర్వాత కూడా దరఖాస్తులను తీసుకొని సర్టిఫికెట్లు ఇవ్వబడేదుకు అధికారులకు అధికారాలు ఇవ్వబడతాయని ఆయన చెప్పారు.

వ్యక్తులవద్ద 25 వేల రూపాయల విలువ చేసే ఆభరణాలు, కుటుంబం వద్ద ఐతే 50వేల రూపాయలు విలువ చేసే ఆభరణాలు ఉండవచ్చునని, అంతకు మించినప్పుడు మాత్రమే ప్రభుత్వానికి తెలియ జేయవలసి వుంటుందని, అమేరకు సవరణ తీసుకు రాదలుచుకున్నారని ఆర్థికమంత్రి చెప్పారు.

మామూలు న్యాయస్థాన్ల ప్రకారం నోటీసులు జారీచేయటం, సంజాయిషీ ఇచ్చుకోటానికి అవకాశం కల్పించటం, విచారణ మొదలైనవి అన్నీ వుంటేవిధంగా ఉత్తర్వు విస్తృత పరచటం జరుగుతుందని, అలాగే శిక్షలువేసే విషయంలో కూడా ఉత్తర్వులో వివరంగా పేర్కొనబడుతుందని శ్రీ కృష్ణమాచారి తెల్పారు.

ఇంతకుముందు బిల్లుపై జాయింట్ కమిటీ నివేదికపై స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ మసానీ తర్కను ప్రారంభిస్తూ, ఈ బిల్లు రోజ జీ మహాత్మా గాంధీ అభిప్రాయాలకు పూర్తి విరుద్ధమని, గాంధీ పేరు తో ప్రజలకుస్వాధీనం, అయనకు ద్రోహంచేస్తూ ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారని, తిన్నారు.

బంగారంపట్ల ప్రజలమోజుమరగ్గించేందుకు, ధరను తగ్గించేందుకు, దొంగ వ్యాపారాన్ని అరికట్టేందుకు ఈ బిల్లు ఉద్దేశించబడినట్లు ప్రభుత్వం చెప్తున్నదని, అయితే ఈ బంగారు కంట్రోలు ఉత్తర్వును 18 మాసాలు అమలు జరిపినప్పటికీ ఆ ప్రయోజనాలు సిద్ధించ లేకపోగా, బంగారంపట్ల ప్రజలమోజు అధికమైందని, ధరలు పెరిగాయని, దొంగవ్యాపారం జోరుగా సాగుతున్నదని శ్రీమసాని అన్నారు.

చర్చనువాయిదావేయాలన్న తీర్మానం తోసివేత

బంగారు కంట్రోలు విషయం పిటీషన్ల కమిటీముందున్నప్పుడు కారణంగా లోక్ సభలో ఈ బిల్లుపై చర్చ జరగకూడదు. కచ్చే సమావేశంవరకు వాయిదావేయాలని కాంగ్రెస్ సభ్యులు కొంతమంది, మరికొందరు సభ్యులు చేసిన వాదన త్రోసివేయబడింది.

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి బిల్లును తర్కకు ప్రవేశపెట్టగానే శ్రీ యస్. యం. బెనర్జీ లేచి ఈ విషయంపై రెండు పిటీషన్ల కమిటీముందు ఉన్నాయని, కనుక పిటీషన్ల కమిటీ తన అభిప్రాయాన్ని వెల్లడించేవరకు, కచ్చే సమావేశానికి ఈ చర్చను వాయిదా వేయాలని కోరాడు. ఈ తీర్మానం తర్వాత ఓటింగ్‌లో 32-03 ఓట్లతో వీగిపోయింది.

మద్రాసుపద్ద నూనె శుద్ధి కర్మాగారం

తండియార్ పేటలో నిర్మించడానికి నిర్ణయం

కోయంబత్తూరు, డిసెంబరు 21

ప్రభుత్వ రంగంలో నెలకొల్పబోయే 4 వ నూనె శుద్ధి కర్మాగారానికి మద్రాసుకు 7 మైళ్ళ సమీపంలో ఉన్న తండియార్ పేటవద్ద స్థలాలన్ని ఎన్నిక చేశారు.

గత వారంలో మద్రాసు సందర్శించిన అమెరికా ప్రవీణుల బృందం ఈ స్థలనిర్ణయం చేసినారని. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రధానాధికారి ఒకరు నేడిక్కడ పత్రికేయులకు చెప్పారు

ఈ ప్రాంతంలో వున్న 3 వేల ఎకరాల మాగాణి భూమి నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి అనువైనదిగా తన బృందం ఏపారసు చేసిందని ఆయన అన్నారు.

నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ సహకారంతో ఈ నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పబడుతుంది నిర్మాణ కార్యక్రమం వచ్చే సంవత్సరారంభంలో ప్రారంభమౌతుంది. అప్పటికి కర్మాగారం నిర్మాణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఇరానియన్ ఆయిల్ కంపెనీకి మధ్య కొన్ని విషయాలపై ఒప్పందం జరగవలసి వస్తున్నాయి

పెట్రోలియం రసాయనిక పరిశ్రమ మినహా నూనెశుద్ధి కర్మాగారమే 15 వందల ఎకరాల విస్తీర్ణాన్ని ఆక్రమించుకొంటుందని అయన అన్నారు. నూనెశుద్ధి కర్మాగారం గిరిదళలో పెట్రోలియం రసాయనిక పరిశ్రమ నెలకొల్పబడుతుంది.

నూనెశుద్ధి కర్మాగారం ప్రారంభ దశలోనే 80 లక్షల టన్నుల ముడినూనెను శుద్ధిచేయగలిగిన శక్తికలిగి వుంటుంది. దీనికి కావలసిన ముడినూనెను నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ ఎగుమతి చేస్తుంది ప్రభుత్వర గంలో నూనెశుద్ధి కర్మాగారాలలో ఉత్పత్తిఅయ్యే నూనెవ్యాపారాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తుంది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విధులు

నూనెశుద్ధి రంగాన్ని నూనె వ్యాపారరంగాన్ని కలిపివేసిన అనంతరం గత సెప్టెంబరు 1 వ తేదీన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఏర్పరిచింది ఇది అస్సాంలోని గౌహతి, బీహారులోని బరౌనీ నూనెశుద్ధి కర్మాగారాల కర్మాగారాన్ని నెలకొల్పుతాయి.

నవంబరు 14 వ లక్నోలో జరిగిన అఖిల భారత గాంధీజయంతుల తృతీయ మహాసభలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపాలానీచే ఉత్తమ తెనుగు దాన సాహిత్య రచయితగా అవార్డు పొందిన శ్రీ కవిరాజు.

హుజూర్ నగర్‌లో సత్యాగ్రహులకు జరిమానా

హుజూర్‌నగర్, డిసెంబరు 18

అహార సమస్యేనైనా, అధిక ధరలకు వ్యతిరేకంగాను ఆగస్టు నెలలో భారతదేశ వ్యాపితంగా కొనసాగిన సత్యాగ్రహోద్యమంలో భాగంగా హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వమున ఆగస్టు 25, 26 తేదీలలో తహశీలుదారు కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిగింది ఆగస్టు 26 తేదీనతాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చింతలపూడి రాములు, కమిటీ సభ్యుడు శ్రీ పి. రామకోటేశ్వరరావుగార్లు నాయకత్వమున సత్యాగ్రహం చేసిన 90 మందిని అరెస్టుచేసి 18 మంది పై కేసు పెట్టారు.

ఈ కేసులో సత్యాగ్రహుల పక్షాన న్యాయవాది శ్రీ కాకర్ల శ్రీనివాసరావు (అడ్వొకేటు) గారు వాదించారు. పరిణంగా కేసులోని కొంత భాగాన్ని మొత్తంగా కొట్టివేశారు. ఇంకొక కేసును ననుసరించి శ్రీ చింతలపూడి రాములు శ్రీ పి. రామకోటేశ్వరరావుగార్లను మాత్రం రు 25 లు జరిమానా (కట్టని పక్షంలో 3 వారములు శిక్ష) విధించగా మిగతా 16 మంది సత్యాగ్రహులపై కేసు కొట్టివేస్తూ తీర్పు నిచ్చారు.

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం పోడా. కీ. పొగాకు వ్యాపారుల సమస్యకు శ్రీ పారిక్ గుడువుల అధ్యక్షులుగా, సూచన కార్యవర్గం ఎన్నికయింది.

తత్తర్లుపై యాజమాన్యం నిర్వహిస్తున్నది.

బరౌనీ కర్మాగారం ప్రధమదశ అగస్టులో పూర్తియయింది. ఇది రష్యావారి సాంకేతిక సహాయంతో నిర్మ దలచింది. దీనిని జనవరి మధ్యభాగంలో ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి దాని పరం చేస్తారు.

గుజరాత్‌లో కొయలీ వద్ద రష్యా సహకారంతో నిర్మిస్తున్న నూనె శుద్ధి కర్మాగార నిర్మాణం కూడా పూర్తి కావస్తున్నది. పశ్చిమ బెంగాల్‌లోని హల్దియావద్ద మరొక నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పుతారు.

పరాధీన దేశంగా మారిన పాకిస్తాన్

అయూబ్ చేతిచలవే ఇందుకు కారణమని ప్రతిపక్ష ఐక్యసంఘటన విమర్శ

కరాచీ డిసెంబరు 21

అయూబ్‌ఖాన్ చలవవల్ల పాకిస్తాన్ పూర్తిగా పరాధీన దేశమయిపోయిందని, ఇప్పుడు పాకిస్తాన్ సైన్యం అంతా పూర్తిగా అమెరికా దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వుందని ప్రతిపక్షం ఐక్యసంఘటన ప్రతినిధి నేడు విమర్శించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఇస్తున్న అంత సంబంధాలు ఏమిటి?

లేని సైనికసహాయం దీనికి కారణమన్నారు. ఇప్పుడు గనుక అమెరికా విదిధాలుగా ఇవ్వడం పొమ్మంటే పాకిస్తాన్‌గతి అధోగతేనని ఆయన విమర్శించారు.

ప్రతిపక్ష ఐక్యసంఘటన పార్టీల సంఘం నాయకులు మహ్మద్ ఉస్మానీ నేడొక ప్రకటన చేస్తూ "అమెరికా సైనిక సహాయం మీదనే పూర్తిగా మనం ఆధార పడటంవల్ల పాకిస్తాన్ సైనికశక్తి నిర్వీర్యం అయిపోయింది అమెరికా కావాలనుకుంటే మన సైనిక యంత్రాంగాన్ని స్థంభింపచేయగలదు"అని విమర్శించారు

"భారతదేశం అనేక దేశాలనుండి సహాయం పొందుతున్నది. ఒకవేళ ఏ దేశమైనా తనిచ్చే సహాయాన్ని ఆపుచేస్తే, మిగతా దేశాల నుండి ఆదుకోవడం చూచుకోగలదు. కాని పాకిస్తాన్‌కు రెండో మార్గం లేకుండా వుంది" అన్నారు.

పాక్ విదేశాంగ మంత్రి భుట్టో ఇటీవల చేసిన ప్రకటనకు సమాధానంగా ఉస్మానీ ఈ ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో ఇంకా ఇలా వుంది:

"కబుర్లు ఎన్నయినా చెప్పవచ్చు. కాని విదేశీ సంబంధాల విషయంలో మనం సాధించింది అతిస్వల్పం.

అయూబ్‌ఖాన్ అవలంబించే విదేశాంగ విధానంలో క్రమయిన సైద్ధాంతికత్వం లేదు. ఒక వ్రక్కన చైనాతో స్నేహం అంటున్నాడు మరోవ్రక్క సోవియట్ కూటమి వదలనంటున్నాడు.

ఇరాన్, టర్కీలతో పాకిస్తాన్‌కున్న స్నేహం కొత్తదేమీకాదు.

సింధుజలాలను కాశ్మీర్ అభివృద్ధికి భారత దేశం వినియోగించుకోవడానికి అంగీకరించటం ద్వారా కాశ్మీర్‌పై భారత ప్రభుత్వ అధికారాన్ని మరోకంగా ఒప్పుకుంటున్నాడు.

చైనా, ఇరాన్, టర్కీలతో మనహక్కులు పాకిస్తాన్‌కు ఉన్న స్నేహ దేశాలు ఏవి?

ఆఫ్రికా దేశాలలో ఏ ఒక్క దేశంతో అయినా మనం స్నేహ సంబంధాలు పెట్టుకోగల్గామా? అరబ్ దేశాలతో మనకున్న సంబంధాలు ఏమిటి?

గోవాపై పోర్చుగల్ పెత్తనాన్ని అయూబ్ ఖాన్ సమర్థించటం ద్వారా ఆసియాలో పాకిస్తానుకు ఎంత ప్రతిష్ఠనిచ్చింది? ఆఫ్రికాలో పోర్చుగల్ వలసవాదులుచేస్తున్న అకృత్యాలు ప్రపంచ ప్రజలకు తెలియని విషయమా?

నెంబో కూటమిని వదులుకు (నెట్రాలుకుండ టంవల్లనేగదా సోవియట్‌తో మన సంబంధాలు బాగుండటంలేదు.

రష్యాపై ఎగిరినందుకు కూల్చివేయబడిన అమెరికాయు-2 గూఢచారి విమాన ఉదంతం. దానివల్ల పాకిస్తాన్‌కు వచ్చిన అప్రతిష్ఠ పాక్ ప్రజలు మర్చిపోలేదు. (యు 2 విమాన ఉదంతం సందర్భంలో పాకిస్తాన్‌టబహాటా రష్యా గట్టి హెచ్చరిక చేసింది)

పశ్చిమరాజ్యాల పైనికకూటాలలో కూర్చోబెట్టే కార్డీర్ విషయంలో రష్యా తన కైలరిని మార్చుకోవటంలేదు.

ఈ సందర్భంలో మరో అంశాన్నికూడా ప్రజలవ్యక్తికి తేల్చాల్సివుంది. అయూబ్ అధ్యక్షత్వాన్ని అమెరికా, బ్రిటిష్ సమ్రాజ్యవాదులు అంగీకరిస్తున్నాయి. దీనివల్ల బోధపడేదేమిటి? అయూబ్‌ఖాన్ ఇంకా ఇలా నాడగు కాలం పాటు వుండాలని ఆ దేశాలు కోరుకున్నాయనే గదా?

తమ లోనుగురు కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షంకు అమెరికానుండి సహాయం కన్నుం దని ప్రభుత్వ పక్షం హామ్ ఆరోపణలు చేస్తున్నది.

అయూబ్‌ఖాన్ అనుకూలమా అని అడిగా ఆఫ్రికా ఖండాలలోని ప్రజాస్వామిక దేశాలకు పాకిస్తాన్ అంటే విశ్వాసం పోయింది, కారణం అయూబ్ విధానానికి ప్రజల సమ్మతి లేకపోవటమే.

పోలీసుండి విరమించుకోమని అయూబ్‌ఖాన్‌కు చౌదరీగులాంఅబ్బాస్ విజ్ఞప్తి

పాకిస్తాన్ త్రయోజనాల దృష్ట్యా,పాలిమఖాన్‌కు విజ్ఞప్తి చేశారు.

అవిశ్వాస తీర్మానోద్దేశం

(3 వ పేజీ తరువాయి)

శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారు తిండిలేక ఎవరు తనిపోయినారో చూపమని ప్రాప్తుడూరులో చేలాది ప్రజలకులను గేలిచేశారు రాయలసీమలో అనాదు ధరలు ఈ విధంగా వున్నవి.

	పంటకాలంలో ధరలు	సెప్టెంబరు నాటికి ప్రభుత్వదర్శకులకు ముందు ధరలు	అక్టోబర్ 15 నాటి ధరలు
బియ్యం సన్నాలు	అస్తా రు 60-00	రు 73-00	రు 91-00
,, అక్కుపట్ల	,, 54-00	68-00	84-00
జొన్నలు 64 కేజీల	అస్తా 32-00	50-00	64-00
కందిపప్పు	,, 42-00	82-00	105-00
పెసర పప్పు	,, 42-00	73-00	110 00
పెసలు	,, 40-00	80-00	100-00

ప్రభుత్వ తీసుకున్నపరిమితవర్తలతర్వాత ధరలుమరి ఈ ఎక్కువగా పెరిగినవి కారణం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపక్షాలను ఎంత చౌకధరగా విమర్శించినా వారి నోటినుండే దాన్ని దాగని సత్యం బయటపడింది. 'పరిస్థితి మెదుగు పర్చేందుకు ప్రభుత్వం కొన్ని తాత్కాలిక చర్యలు తీసుకున్నది వీటిని ఆహార మంత్రి శ్రీ బలరామిరెడ్డి సభలో వివరించారు. ప్రభుత్వ చర్యలు తీసుకోవడం, వాటిని అమలుచేయడానికి వర్తకులు పేరే పథకాలు అవలంబి డడము అనేక సమస్యలు తలెత్తుతూ తయారైంది" (ఆంధ్ర పత్రిక 3-12-64) ఈ వ దెముల్లో బోలు వర్తకులు గెలిచారు. ప్రభుత్వ ఓటిపోయింది.

ప్రభుత్వ వైఫల్యాన్ని పెరిగిన ధరలే చెబుతున్నాయి. వాస్తవ మిట్టుండగా తమ తప్పులను కప్పిపుచ్చుకోడానికి ప్రభుత్వమూ లోను వర్తకులూ, పెట్టుబడిదారీ పత్రికల సాయంతో ప్రతిపక్షం ఆందోళన వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందనే బ్రహ్మాండమైన అసత్యం ఈనాటికీ అరుస్తూనే వున్నారు. ముఖ్యమంత్రి "దేశంలో జూన్ నెల వచ్చే సరికి అహార సమస్య ఒక విధంగా తయారైంది. అప్పటికే ప్రతిపక్షాలవారు ప్రారంభించిన ఉద్యమం. ఆందోళన మూలంగా ఇది మరోరూపం దాల్చింది" అంటూ తమ అసమర్థతను కప్పిపుచ్చుకోడానికి ప్రతిపక్షాలపై దాడి తీవ్రంగా రాళ్ళు విసిరారు.

అహార సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తేవడానికి దేశ వ్యాపితంగా జరిగిన ఆందోళన కేవలం కొన్ని రాజకీయ పార్టీలకే పరిమితమైనదనే సమాధిత దృష్టి ప్రభుత్వానికి వుంది. ఇదే ఈనాటి అర్థాంతరం మూలం.

కాంగ్రెసువాదులూ ఈ సమస్యపై అభివృద్ధి విరోధకశక్తులు ఒకటిగానికి వారిపోయినారు ఈ విషాదపరిణామం యొక్క దుష్ఫలితమే మార్కాపురం పోలీసుల కాల్పులు

మార్కాపురంలో హర్తాళ్‌కు 4, 5 రోజులు ముందు బియ్యాన్ని సక్రమమైన ధరలకు అమ్మిందడంలో పోలీసులు కమ్యూనిస్టు కార్యకర్తలతో సహకరించారు. కమ్యూనిస్టులు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి, కాపనసత్యంగారు అయిన శ్రీ పూల సుబ్బయ్యగారికి పోలీసు డిప్యూటీ సూపర్నెంటు దొంగ నిల్వలను బయటికి లాగడానికి సహకరిస్తూ సహకరిస్తానని వాగ్దానం చేశారు. సదాచార సమితిలోని కాంగ్రెసువాదులసహకారి చూచు,కాని2) వరేడీ హర్తాళ్‌నాటికి పైనపేర్కొన్న కారణాలవల్ల ఎరిస్థితి పూర్తిగా మారిపోయింది. జనసంఘ కార్యకర్తలూ కొందరు స్వాతంత్ర కాంగ్రెసువాదులూ, పోలీసులూ హర్తాళ్‌ను విచ్ఛిన్నం చేయడానికి స్టాల్ మార్కెట్లో కొచ్చిగాయ దానికి తయారయినారు కాంగ్రెస్ కమ్యూనిస్టు కార్యకర్తలు. ఇరువ ప్రజాతంత్రవాదులూ. వసలు తీయుతంగా నిర్వహించిన వల్ల హర్తాళ్ పూర్తిగా జయప్రదమైంది 6000 మందికో బ్రహ్మాండమైన ప్రదర్శన ఎట్టంలో జరిగిన ఎరుగని రీతిగా జరిగింది

మార్కాపురం కాల్పులు జరిగిన పరిస్థితులు

తమ అభిప్రాయాన్ని వ్యతిరేకంగా ప్రజలు రంగంలోకి రావడం తో కాంగ్రెసు వాదులు అసహనం. పోలీసు అధికారుల ఆగ్రహం పట్టలు తప్పింది. దొంగతనంగా దాచిన బియ్యం నిల్వల గిడ్డంగి దగ్గర చేరిన జన సమూహం బియ్యాలను స్వాధీనం చేసుకొని సక్రమమైన ధరలకు అమ్మి డ వలసి దిగా పోలీసులను కోరుకూ వర్తమాన మనింధారు. తాము వచ్చేవరకు ప్రజలు తాళ్ళు హర్తాళ్ స్థానిక కాంగ్రెసువాదుల దాన్ మార్కెటుదాన్ని దుర్బోధలు పోలీసు అధికారుల ఆగ్రహాన్ని ఇనుమడి ఎ జేసిన దువల పోలీసులు వచ్చీరాగానే రోనేహెచ్చరికలుతీర్చకుండ ఏకాలంలోనే జరిగి పోయిన శ్రీసుబ్బయ్యను పోలీసు అధికారులుఅనమాన కరంగా పోలీసు వ్యానులోకి గెంటివేశారు. దీనితో ఉద్రిక్తతలైన ప్రజలను కాంతింప జెయ్యడానికి సుబ్బయ్యగారినే తమోగా చ కున్నారు భయ భ్రాంతితో పరిగెత్తే ప్రజలను కాల్చుచుండగా నన్ను కాల్చండి ప్రజలను కాల్చవద్దని శ్రీ సుబ్బయ్యగారు మొర పెట్టు తున్నా వినకుండా పోలీసులు దారుణంగా దాడులు ప్రేల్చారు. కాల్చుటంతో నిర్దక్షిణ్యం గాజరిగినవి పే గాయపడినవారిలో ఇద్దరుమరణించారు అనేకులు గాయపడినవారిలో ఒకరిద్దరు ఆస్పత్రిలో మరణ చారు. అనారు పట్టణంలో అధికారులో వున్నది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంకాదు. పోలీసురాజ్యం. పోలీసు అధికారుల దర్శకులు, కాల్చులూ పాపిష్టు వ ప్రదాయాలను స్ఫురణకు తెచ్చినవి. ప్రజాస్వామ్యాన్ని ప్రేమించేవారంతా సిగ్గుతో తల వంచుకోవలసిన సందర్భం

ప్రజలకు జరిగిపోయిన దారుణా పరాధాన్ని కప్పిపుచ్చుకోడానికి శ్రీ సుబ్బయ్యగారితోసహా స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలపైన, కాల్చులను అరి ఎన ఒక ప్రజాస్వామికవాదిపైన అధికారులపై దౌర్జన్యం చేసినట్లు కేసులుపెట్టబడినవి. ఇది జరిగిన వాస్తవం. మార్కాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందర్భములో తమ్మయ్యనే అక్కడికి వెళ్ళి 4-5 రోజులుండి అక్కడి బహిరంగ సభలో పాల్గొన్న నాకు ప్రజలవల్ల తెలిసిన వాస్తవం.

గుంతకల్లు కాల్పులు : కరువుపట్ల మంత్రులఉలక్ష్యం

గుంతకల్లులో జొన్నల ధర విపరీతంగా పెరిపోయిన పరిణాం జొన్నలు సరసమైన ధరలకు లభింపజేయాలన్న ప్రజలపై కాల్పులు జరిగినట్లు వత్రికా వార్తలు. అయితే అక్కడి కరువు పరిస్థితులపై అంతగా లేని మంత్రులు ఆశ్చర్యం ప్రకటించడం. కాల్పుల తర్వాతనే ధాన్యం నష్టాలు చెయ్యడం ప్రభుత్వం యొక్క ప్రజల విస్తృత్వ వైఖరికి నిదర్శనం కాదా?

రాయలసీమ కాశ్వత కరువు వివరణాన్యకతను ఈ చదవిన ప్రభుత్వం గమనించే లాగా చేసి ఉండాల్సింది. రాయలసీమ కంటే కరువు ప్రాంతాల్లో అన్నార్తులపై కాల్పులు జరిగిన అనంతరం అనవలసిన మాటలా అవి? ఈ సంవత్సరం రాయలసీమ అంతటా మెట్టపంటలు చెప్పుకున్నవి వరినాట కూడ కంకివిరుపు తెగుబడల్లన సన్నద్ధమైంది, ఎండిపోకపోతున్నద

చతుర్థ ప్రణాళికలో ప్రయివేటు రంగానికి యితోధిక స్థానం

పరిశ్రమల రంగంలో 50 శాతం ప్రయివేటు పెట్టుబడిదార్లకేనని వాగ్దానం

కలకత్తా వాణిజ్యమండలి సభలో ప్రధాని శాస్త్రి ప్రసంగం

కలకత్తా, డిసెంబరు 21

చతుర్థ ప్రణాళికలో ప్రయివేటు రంగం పెట్టుబడి మొత్తం ప్రణాళిక వ్యయంలో మూడవవంతుకు మించి ఉండగలదనీ, పారిశ్రామికాభివృద్ధికి పెట్టే పెట్టుబడిలో 50 శాతం వరకు ప్రయివేటు రంగంలోనే ఉంటుందనీ భారత ప్రధాని శ్రీ శాస్త్రి నే డిక్కడ వాణిజ్య పరిశ్రమల మండలి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

సామాన్య మానవుని స్థితిగతులను మెరుగు పర్చటానికే రక్షిత వందవర్ష ప్రణాళికలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

ఇంతమొత్తాన్ని ప్రయివేటురంగానికి కేటాయించడంవల్ల, అన్ని వనరుల నుండి పెట్టుబడులను సమకూర్చుకోవలసిన బాధ్యత, కర్తవ్యం ప్రయివేటురంగంపై పడుతుంది.

సామాన్యుని ప్రయోజనాలను కాపాడటానికే ప్రభుత్వం కంట్రోలు వర్తింపు తీసుకోవలసి వస్తున్నది. కార్మికులు, వివిధయత్నాల క్షేమం కోరి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోక తప్పటంలేదు.

ప్రస్తుతం తరల పరిస్థితిని దృష్టిలో పెంచుకొని ప్రతి పరిశ్రమ వివిధయాధారుడు గిట్టుబాటయిన రకరకాల తమ ఉత్పత్తి అందేటట్లు చూడాలి.

దొంగబద్దువల్ల కలిగే దుష్పరిణామాలను అరికట్టాలంటే ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోక తప్పదు. ఈ విషయంలో మీ సహకారాన్నికూడా ప్రభుత్వం కోరుతున్నది. ఏమయినా ఈ సమస్య పరిష్కారం కాగలదని ఆశిద్దాం.

అంతర్జాతీయ రంగంలో అనేక మార్పులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచపరిస్థితి చాలా క్లిష్టంగావుంది. శాంతి, సహజీవనంకోసం భారత దేశం కృషి చేయవలసివుంది. అటువంటి ప్రయత్నంవల్ల ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న కొన్నిప్రధాన సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవటం సంభవమని ఆశిద్దాం.

అణుబాంబుల సమస్యపై భారత ప్రభుత్వ విధానం

మంత్రులు విభిన్న ప్రకటనలు చేశారనిలోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 21

అణుబాంబుల సమస్యపై బ్రిటన్‌లో ప్రధాని శాస్త్రి ఒక విధంగానూ, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మరో విధంగాను అభిప్రాయాలు వెలిబుచ్చారనే విషయం నేటి లోక్‌సభ సమావేశంలో చర్చకు వచ్చింది.

శ్రీ హెచ్. వి. కామత్ ప్రసంగిస్తూ, అణురహిత దేశాలకు అణుదేశాలు 'సమిష్టిదర్శన' ద్వారా రక్షణ కల్పించాలని ప్రధాని శాస్త్రి సూచనచేశారని, విదేశాంగ మంత్రి న్యూయార్క్‌లో ఆ లాంటి సమిష్టిదర్శనం సాధ్యం కాదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారని పేర్కొన్నారు. ఈ విషయంపై దేశంలోనూ, వెలుపల పెద్ద గందరగోళం ఏర్పడిందని, కనుక ఆ సమస్యపై ప్రభుత్వం తన అభిప్రాయాన్ని స్పష్టం చేయాలని, 'సమిష్టిదర్శన' అని ప్రకటనలో ఏ ఉద్దేశ్యంతో పేర్కొనబడిందో వివరించాలని అన్నారు.

ఇటీవల తన దృష్టికికూడా ఇదే విషయం ఒక సమావేశంలో తీసికొని రాబడిందని స్పీకర్ అన్నారు.

విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం చెబుతూ, పార్లమెంటులో అణుబాంబు సమస్యపై ప్రధాని శాస్త్రి ప్రకటన చేసిన తర్వాత గందరగోళ మేర్పడటానికి అవకాశమేమీ లేదన్నారు. కొన్ని దేశాలు అణు కార్యక్రమాలు మరింతగా ముందుకు తీసుకొని పోతున్న కారణంగా, అణురహిత దేశాలు తమ యాంతరాళకలకు గురి కాకుండా వుండేందుకు అణ్వస్త్రదేశాలు ఏ ఉత్తర్వులు తీసుకోవాలో ఆలోచించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని భావిస్తూ, ఆ సమస్యను ఆ దేశాల దృష్టికి భారత ప్రధాని తీసుకొని వచ్చారు కన్నదే, ఆయన ఎట్టి అణుకవచాన్ని కోరలేదని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

ఇక న్యూయార్క్‌లో తన ప్రకటనకు సంబంధించినంతవరకు, తన ప్రకటన ప్రధాని ప్రకటనతో విభేదించలేదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. పాత్రికేయుల ప్రశ్నలకు సమాధానంగా, న్యూయార్క్‌లో వాతావరణాన్ని మారిన తర్వాత అలాంటి "సమిష్టి దర్శన ఒప్పందం" సాధ్యంకాదనే అభిప్రాయాన్ని వ్యక్తపరచానని ఆయన అన్నారు.

నిరాయుధీకరణకై భారతదేశం మొదట నుండీ కృషిచేస్తున్నదని, కైరో అలీనదేశాల మహాసభ మాస్కో ఒప్పందాన్ని అన్ని దేశాలు పంతకాలు చేయాలని విజ్ఞప్తి చేసిందని అణురహిత దేశాలు అణ్వస్త్రాలను తయారు చేయకూడదని కైరో మహాసభ ప్రకటన తెలియచేస్తున్నదని ఆయన వివరించారు

మారుతున్న పరిస్థితులపై ప్రధానితో చర్చించకుండా విదేశాంగమంత్రి నిర్ణయానికి రావటం తప్పు కాదు అని శ్రీ రంగా వ్యక్తం చారు. ప్రధాని శాస్త్రితో నిత్య సంబంధాలు కల్గివున్నానని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ప్రభుత్వ అణుబాంబు ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోనికి తీసుకొన్న అనంతరం రూపొందించబడిందా లేక, ప్రభుత్వ విధానాన్ని ప్రజల ఎదుట పెడతారా? అని శ్రీ వి. రామమిశ్రా అడిగారు. ఇటువంటి విషయాల్లో ప్రభుత్వమే నిర్ణయాలు చేస్తుందని అణు ఆయుధాలను నిర్మించకూడదనే పాత నిర్ణయాన్ని అమలు జరపటం తప్పితే ఇదేమీ కొత్త నిర్ణయం కాదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

సోవియట్ మొదలయిన అణ్వస్త్ర దేశాలతో అణురహిత దేశాలకు రక్షణ కల్పించే విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు భారతదేశం జరపలేదని మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. చైనా అణుబాంబు పరీక్ష జరిపినందువల్ల ఏర్పడిన పరిస్థితిని దర్శించేందుకు అలీనదేశాల సమావేశాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన లేదనికూడా ఆయన చెప్పారు. అణు ఆయుధ వ్యాప్తిని నిరోధించేందుకు అణ్వస్త్రదేశాలు, అణ్యాయుధాలను నిర్మించకుండా చేసేందుకు అణురహిత దేశాలు ఒక అంగీకారానికి రావాలని భారతదేశం అభిలషిస్తున్నదని మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు.

రాష్ట్రపతి ఉత్తర్వు

కాశ్మీర్‌కు రాజ్యాంగ నిబంధనల వర్తింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

భారత రాజ్యాంగ చట్టంలోని 356-357 నిబంధనలను జమ్మూ - కాశ్మీర్ రాష్ట్రానికి వర్తింపచేస్తూ రాష్ట్రపతి నేడు ఉత్తర్వు జారీ చేశారు.

ఐ. రా. స సర్వసభ్య సమావేశంలో ద. ఆఫ్రికా ప్రతినిధికి పరాభవం

ఐ. రా. స, డిసెంబరు 21

అంతర్జాతీయ పరిస్థితిపై ప్రసంగించేందుకు దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి డా హిల్‌గార్డ్ ముల్లర్ వేదిక వద్దకు వెళ్ళగానే, కమ్యూనిస్టుదేశాల, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు నేడు ఐ రా స సర్వసభ్యసమావేశంనుండి వాకౌట్ చేశారు.

గూడూరులో కలరా 8 మంది మృతి

గూడూరు, డిసెంబరు 20

నెల్లూరుజిల్లా గూడూరులో కలరా ఇప్పటికే 18 మందిని పోలినది. 8 మంది తనివిపోయారు. పరిస్థితి ప్రమాదంగావుంది.

కలరా విషయంలో మునిసిపాలిటీవారు శ్రద్ధ వహించడం లేదని గూడూరు టౌన్ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ వి సి సుబ్బయ్యగారు నిన్న హెల్త్ ఆఫీసరుకు తెలియజేశారు.

కార్మికవేటలలోనే కలరా ఎక్కువగా వ్యాపించడం, పనిపోటంకూడా సంభవించింది.

(వి. పి.)

వర్తకులవద్ద ఆహార నిల్వలు లేవట

న్యూఢిల్లీ, డిసెంబరు 20

దేశంలో బలీకనంట విపరీతంగా మండి పెరుగుటకు వర్తకులవద్ద తగినంతగా ధాన్యం నిల్వలులేవని, నేడు ఆహార వర్తకులను అధికారులనులనీ, దొంగ నిల్వదార్లపై ముందలు వేస్తున్నారని, కానీ తమవద్ద ఉన్న సరుకు దళారులకు అనుకూలమైనదిగా ప్రకటించడంలేదని అఖిలభారత ఆహార వర్తకసంఘ అధ్యక్షుడు నే దిక్కడ చెప్పారు.

జాతీయ సమైక్యతకు అలీఘర్ యూనివర్సిటీ ఆదర్శం

అలీఘర్, డిసెంబరు 20

వివిధ మతాలు, వివిధ భాషలు, వివిధ జాతుల సమైక్యతను ఇక్కడ జరిగిన అలీఘర్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం రుజువుచేసింది.

ఈ విశ్వవిద్యాలయంలో హిందీ యం. ఏ. పరీక్షలో గోపీనాథన్ అనే దక్షిణాది విద్యార్థి ప్రథమస్థానంగా ఉత్తీర్ణుడయ్యారు.

వాణ్యశాస్త్రంలో యం. ఏ. డిగ్రీపరీక్షలో ఒక ముస్లిం విద్యార్థి ప్రథమస్థానం సంపాదించారు.

స్వర్ణపతక విజేతల్లో ఒక ముస్లిం విద్యార్థిని ఉన్నారు. ఈమె బురకా వేసుకొని స్టేజివద్దకు వచ్చి స్వర్ణపతకాన్ని స్వీకరించింది.

ఈ సందర్భంలో ఈ యూనివర్శిటీ ప్రధాని శ్రీ లార్డ్‌బహదూర్ శాస్త్రి డాక్టర్ ఆఫ్ లా గౌరవపట్టంతో సత్కరించింది

ఆయన తన గాంధీ బోధిని విడనాడి స్నాతకోత్సవ దుస్తులలో లాగమైన టోపీని ధరించారు.

శ్రీ శాస్త్రి ఇక్బాల్ రచించిన హిందూస్తాన్ హమారా గేయాన్ని గానంచేశారు. మజహద్ నసీం సికాకా అసిస్టెంటైర్ రచించిన హిందీ హైజాం చతన్‌హై హిందూస్తాన్ హమారా, (వరసుర పైన్నాన్ని మతం బోధించదు. మనందరమూ భారతీయులం. మన మాతృభూమి భారతదేశం) అని ఈ గీతం ప్రభోధిస్తుంది.

ప్రధానికి అహ్మదాబాద్ స్వర్ణకారుల విజ్ఞప్తి

బంగారం కంట్రోలు ఉత్తర్వులు రద్దుచేయమని

న్యూఢిల్లీ, డిసెంబరు 20

అహ్మదాబాద్, స్వర్ణకారుల ప్రతినిధివర్గం ఒకటి నేడు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని, బంగారం కంట్రోలు నిబంధనలను రద్దుచేయ వలసిందిగా కోరుతూ ఒక మెమోరాండం అందజేసింది.

కాశ్మీర్ ప్రాంతంలోని భారతవైమానిక గస్తీ దళాలపై నలి రోజుల్లో పాకిస్తాన్ వైమానికులు ఒక లక్షసుపై తూటాలను ప్రేల్చారని కాశ్మీర్ సమాచారశాఖమంత్రి తెలిపారు.

కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి విషయంగా ఉన్నతవిద్య

9 రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తే రాజ్యాంగ సవరణ: శ్రీ చాగ్లా ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 20

దేశంలోగల 16 రాష్ట్రాలలోను 9 రాష్ట్రాలు గనుక ఉన్నత విద్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి విషయంగా అంగీకరించినట్లయితే అందుకు తగు విధంగా రాజ్యాంగాన్ని సవరించటానికి తాను కృషిచేయగలనని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎమ్ సి చాగ్లా అన్నారు.

పంజాబ్ రాష్ట్రవిద్యాశాఖాధికారుల, ప్రిన్సిపాలుల సమావేశంలో నే దిక్కడ శ్రీ చాగ్లా ప్రసంగించారు.

ఈ సమావేశంలో పంజాబ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ప్రబోధ్‌చంద్ర, ఉన్నత విద్యను కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఉమ్మడి విషయంగా చేసినట్లయితే, ఈ విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించగల పాత్ర హెచ్చుగాదు కదా అని సూచించారు ఆ సూచనపై శ్రీ చాగ్లా మాట్లాడుతూ పై విధంగా ప్రకటించారు.

విజ్ఞాన శాస్త్ర రంగంలో ప్రగతిని పాడింపజేయాలి, పాఠశాలల్లో ప్రాథమికతరగతులనుండి సైన్సు విద్యను బోధించటం చాలా అవసరమని వీరు వక్కాణించారు

విజ్ఞానశాస్త్రాలను బోధించే ఉపాధ్యాయులకు తగుశిక్షణ కార్యాలను పెంపొందించటానికి ఒక కార్యక్రమాన్ని చేపట్టవలసివుంటుందని, ఇందుకు అవసరమైన సహాయాన్ని కేంద్రం అందించగలదని తెలిపారు.

టర్కీలో స్టేడియమ్ ప్రమాదంలో పలువురికి గాయాలు

ఇస్తాంబుల్, డిసెంబరు 20

కొత్తగా నిర్మాణం జేసిన అలిసామి యెన్ స్టేడియం. ప్రారంభోత్సవ సమయంలో ప్రజలు వత్తిడి, త్రోపులాటల వల్ల పైనుండి అనేక వందల మంది క్రిందకు పడిపోయారు.

నేటి సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో అనేకమంది మరణించటం, పలువురు గాయపడటం జరిగివుండవచ్చునని భావిస్తున్నారు

గాయపడినవారిని టాక్సీలోను, అంబులెన్స్ కారులోను అనువత్రులకు వెంటనే తీసుకెళ్ళారు.

స్టేడియం ప్రారంభోత్సవానికి సుమారు 55 వేలమంది హాజరయిన కారణంగా స్టేడియం పై అంతస్తు ఆవరణ ప్రజలతో క్రిక్కిరిసిపోయి త్రోపులాట జరిగి ఈ ప్రమాదం సంభవించింది.

టర్కీ, బల్గేరియా అంతర్జాతీయ ఫుట్ బాల్ టీములు ఈ స్టేడియంలో నేడు పోటీజరుగుతున్నది.

ఆట ప్రారంభానికి ముందు స్టేడియంలో మరొకచోట అగ్నిప్రమాదం జరిగి ఇరవై మంది గాయపడ్డారు.

ఆట ప్రారంభమయేసరికి స్టేడియం ఆవరణలో సుమారు 99 వేలమంది వరకు ప్రజలు వుంటారు.

మొదట జరిగిన ప్రమాద కారణం గురించి తెలియచేస్తూ, పెనుక వరుసల్లో వున్నవారు ముందుకు త్రోసుకురావటానికి ప్రయత్నించినందువల్ల త్రొక్కిసలాట ప్రారంభమై ఇరవై అడుగుల ఎత్తు పై భాగంనుండి క్రిందకు అనేక వందలమంది పడిపోవటం జరిగిందని చెప్పారు.

ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం వివరాలు రేపు పార్లమెంటులో ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 22

ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రేపు తాను పార్లమెంటుకు అందజేస్తానని రైల్వేశాఖమంత్రి శ్రీ యస్ కె పాటిల్ నే దిక్కడ పత్రికలవారితో అన్నారు

ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ మీరు ఇంకా నేనే వుండాలి ముఖ్యమయిన ప్రకటన ఏదయినా పార్లమెంటులో చేయటంఆధారం మంచిది కూడా అన్నారు.

నేను ఇప్పుడు చెన్నగర్గింద్రల్లారేపు పార్లమెంటులో ఈ విషయమై ప్రకటనచేస్తానని మాత్రమే.

విలేకరులు ఇంకాఅడిగినప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ "నేను ఏదయినా ప్రకటన చేస్తానని మీరు భావిస్తే ముందు నేను రాజీనామా చెయ్యాలి" అన్నారు

కొత్త రైల్వే మండలంలో గుంతకల్ డివిజన్ విధిగా చేర్చాలని

అఖిలపక్ష కమిటీ అభ్యర్థన

విజయవాడ, డిసెంబరు 21

మధ్య కూడు రైల్వే మండల అఖిలపక్ష కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ తొస్సుంగర్జ రామలింగయ్యగారు ఇలా ప్రకటిస్తున్నారు

"సికింద్రాబాద్ కేంద్రంగా కొత్త రైల్వే మండలం ఏర్పాటుకోవటం చేస్తూ వస్తున్న విరకాలం ఆందోళన కేంద్ర మంత్రిమండలి నిర్ణయంతో పరిహారం పొందడం హర్షించదగిన విషయం. ఈ సందర్భంలో కొత్త మండలం ఏర్పాటుకు బదులుగా కృషి చేసిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, అఖిలపక్ష సంఘం అధ్యక్షురాలు శ్రీ కేశ డాక్టర్ కె. అచ్యుతుంగారు, తదితర ప్రముఖులు, కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎ. కె పాటిల్ గారలు అభినందనీయులు.

అయితే, గుంతకల్లు డివిజన్‌ను ఈ కొత్త మండలంలో చేర్చకపోవడం అన్యాయం. పరిపాలనా సౌలభ్యదృష్ట్యాగాని, వర్తక వాణిజ్య విషయకంగాగాని భౌగోళిక పరిస్థితుల దృష్ట్యాగాని ఏవిధంగా చూచినా గుంతకల్లు డివిజన్‌ను వేరుచేయడం తీరని లోటు.

గుంతకల్లు డివిజన్‌లోని ప్రజలకు వాణిజ్య వ్యవహారాలలోనే గాక విద్యతదితర కార్యకలాపాలలోకూడా మిగతా ఆంధ్ర ప్రాంతంతో నిత్య సంబంధమున్నది. ఈ డివిజన్‌లోని జిల్లా ముఖ్య పట్టణాలయిన చిత్తూరు, అనంతపురం, కడప మొదలగునవి అనేక విషయాలలో హైదరాబాద్‌తో నిత్య సంబంధాలను కలిగివున్నవి. ఈ ప్రాంతాలనుంచి అక్కడకు గాని కోస్తా జిల్లాలకుగాని వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యాలుకూడా దెబ్బతింటాయి.

అంతేగాక, కూడు, పట్టు తీరాలను కలిపే పెద్ద మీటర్‌గేజ్ రైలు మార్గ పైన సగుంటూరు-మార్కాపురం మూడు ముక్కలుగా చేసి, మధ్య భాగాన్ని దక్షిణరైల్వేలోను, అటు ఇటుగల చివరి భాగాలను కొత్తమండలంలోను చేర్చడం ఏ విధంగా చూచినా సమంజసం.

ఒకవేళ, దక్షిణ రైల్వేలోనుంచి రెండు డివిజన్‌లను మాత్రమే కొత్త మండలంలో వుంచాలనే అభిప్రాయమైతే హుబ్లీ డివిజన్‌తో బదులు గుంతకల్లును చేర్చడమే సబబుగా వుండగలదు. ఇంతవరకు ప్రజాసంఘాలు, వర్తకసంస్థలు అనేక ఇతరసంస్థలు ఆంధ్ర ప్రభుత్వం కూడా కొత్తమండలంలో గుంతకల్లు డివిజన్‌ను చేర్చవలసినదిగానే కోరినవి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్ర పార్లమెంటు సభ్యులు, ప్రజాసంస్థలు ఈ విషయాలను రైల్వే మంత్రి శ్రీ పాటిల్ దృష్టికి తీసుకొనివచ్చి గుంతకల్లు డివిజన్‌ను తప్పక కొత్త మండలంలో చేర్చడానికి కృషిచేయాలని కోరుతున్నాము."

తూర్పు పాక్ ఎలక్టోరల్ కాలేజీ సభపై లాఠీవార్జీ

ఢాకా, డిసెంబరు 20

పాకిస్తాన్ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ప్రదారంమిత్రం నిన్న విద్యార్థులు ఏర్పాటు జేసిన ఎలక్టోరల్ కాలేజీకార్యుల సమావేశంలో ఇరువురు సభ్యులు మృత్యువాతపడిన కారణంగా పోలీసులు లాఠీఛార్జి జరిపి కొందరిని అరెస్టు చేశారు

ఈ సమావేశంలో అయూబ్‌ఖాన్ ప్రసంగిస్తూ వుండగా ఐక్య ప్రతిపక్షంకు చెందినవారు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేయగా ఇరువురూ వారికి మద్దతు ప్రారంభమయింది.

మిస్ ఫాతిమా జిన్నా ప్రసంగించినపుడు కూడా అయూబ్‌ఖాన్ అనుయాయులు నినాదాలు జేసి గల్లంతు చేశారు

ఈ సమావేశంలో సుమారు ఎనిమిదివేల మంది సభ్యులు పాల్గొన్నారు. సంపూర్ణ సందర్భంలో ఇరువర్గాలవారు ఒకరిపై ఒకరు బుర్రీలు, రాళ్ళు, చెప్పులు విసురుకున్నారు.

ఈ సందర్భంలో ఐదుగురు పోలీసులు అరెస్టు జేశారు.

తొలుత మిస్. ఫాతిమా జిన్నా సమావేశంలో మాట్లాడుతూ, శాసనసభ స్పీకరైన పజ్లుల్ ఖాదర్ చౌదరి పాకిస్తాన్‌లో శాంతి జేసుకొనటంపై విమర్శించారు.

ప్రభుత్వ పక్షానికి చెందిన పజ్లుల్ ఖాదర్ చౌదరి చిట్టగాంగ్ జిల్లాకు చెందినవారు. ఫాతిమా జిన్నాకు నిన్న ఏర్పాటు చేయబడిన స్వాగత సత్కారసభను విచ్ఛిన్నంచేయాలనే ఉద్దేశంతో ఆయన ఒక బహిరంగసభను ఏర్పాటుచేయడం జరిగింది.

సమావేశంలో అయూబ్‌ఖాన్ ప్రసంగిస్తూ, మిస్ ఫాతిమాజిన్నాను, అసమర్థురాలైన వయస్సు మళ్ళిన మహిళ అని అవహేళనతో అపహాస్యపరచారు.

సమావేశం జరుగుచున్న స్టేడియం ఎదుట అనేకవందలమంది విద్యార్థులు చేరి మిస్ ఫాతిమాజిన్నాను బలపరుస్తూ నినాదాలుచేశారు.

ఒకరు తెలియచేస్తూ, పెనుక వరుసల్లో వున్నవారు ముందుకు త్రోసుకురావటానికి ప్రయత్నించినందువల్ల త్రొక్కిసలాట ప్రారంభమై ఇరవై అడుగుల ఎత్తు పై భాగంనుండి క్రిందకు అనేక వందలమంది పడిపోవటం జరిగిందని చెప్పారు.

ద. వియత్నాం విముక్తి త్వరలోనే తథ్యం

జాతీయ విముక్తి సంఘటన నాల్గవ వార్షికోత్సవ సందర్భంలో ప్రకటన

పారిస్, డిసెంబరు 21

అమెరికన్ సామ్రాజ్యవాదులపైన దక్షిణ వియత్నాంలో అమెరికా మోహరి ఎంగిలిపీళ్ళకోసం దేవులాడే సామ్రాజ్యవాద తాబేదార్లపైన తుది విజయం సాధించడానికి మంచి అవకాశాలున్నాయని దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన నాల్గవవార్షికోత్సవ సందర్భంలో విడుదల చేసినప్రకటనలో పేర్కొన్నది.

దక్షిణ వియత్నాం ప్రజలు సాధిస్తున్న మనవిజయాలు, అమెరికా సామ్రాజ్యవాదుల్ని, వారి తాబేదారుల్ని ఓడించి వియత్నాం విముక్తి విప్లవం తుది విజయాన్ని అనతి కాలంలో సాధించుకుంటుందనడానికి నిదర్శనమని అప్రకటనలో పేర్కొన్నది.

జాతీయ విముక్తి సంఘటన విడుదల చేసిన ప్రకటనలో ఇంకా ఇలా వుంది:

"దక్షిణ వియత్నాం దూరాంగంలో నాల్గింట మూడువంతులమేరకు జాతీయ విముక్తి దళాలు విముక్తి చేసాయి దిన దినం అమెరికా సామ్రాజ్యవాదులు చావుదెబ్బలు తింటూ ఇంకా ప్రతిఘటనకోసం దక్షిణ వియత్నాంలో దురాక్రమణ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ఉత్తర వియత్నాంపై రెచ్చగొట్టు తర్కలను పాల్పడుతున్నది. కాంబోడియా, లావోస్ తటస్థతకు భంగం కలిగిస్తూ, ఆ దేశాల స్వాతంత్ర్యానికి హాని గలిగిస్తూ అగ్నేయాసియాలో ఉద్రిక్తతను అమెరికా రెచ్చగొడుతున్నది.

దక్షిణవియత్నాంనుండి అమెరికా సుండు వైదొంగి అవతలకు పోవాలి దక్షిణవియత్నాం సమస్యను దక్షిణవియత్నాం ప్రజలే పరిష్కరించుకుంటారు.

వాస్తవాన్ని ఇప్పటికయినా గ్రహించి అమెరికా మర్యాదగా వైదొలిగిపోతే మంచిదే. లేకపోతే వారికి ఓటమి తప్పదు అగౌరవం కలగక మానదు.

స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, శాంతి, తటస్థత అనేవి జాతీయ విముక్తి సంఘటన లక్ష్యం.

ఆయుధే, గుంతకల్లు డివిజన్‌ను ఈ కొత్త మండలంలో చేర్చకపోవడం అన్యాయం. పరిపాలనా సౌలభ్యదృష్ట్యాగాని, వర్తక వాణిజ్య విషయకంగాగాని భౌగోళిక పరిస్థితుల దృష్ట్యాగాని ఏవిధంగా చూచినా గుంతకల్లు డివిజన్‌ను వేరుచేయడం తీరని లోటు.

గుంతకల్లు డివిజన్‌లోని ప్రజలకు వాణిజ్య వ్యవహారాలలోనే గాక విద్యతదితర కార్యకలాపాలలోకూడా మిగతా ఆంధ్ర ప్రాంతంతో నిత్య సంబంధమున్నది. ఈ డివిజన్‌లోని జిల్లా ముఖ్య పట్టణాలయిన చిత్తూరు, అనంతపురం, కడప మొదలగునవి అనేక విషయాలలో హైదరాబాద్‌తో నిత్య సంబంధాలను కలిగివున్నవి. ఈ ప్రాంతాలనుంచి అక్కడకు గాని కోస్తా జిల్లాలకుగాని వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యాలుకూడా దెబ్బతింటాయి.

అంతేగాక, కూడు, పట్టు తీరాలను కలిపే పెద్ద మీటర్‌గేజ్ రైలు మార్గ పైన సగుంటూరు-మార్కాపురం మూడు ముక్కలుగా చేసి, మధ్య భాగాన్ని దక్షిణరైల్వేలోను, అటు ఇటుగల చివరి భాగాలను కొత్తమండలంలోను చేర్చడం ఏ విధంగా చూచినా సమంజసం.

ఒకవేళ, దక్షిణ రైల్వేలోనుంచి రెండు డివిజన్‌లను మాత్రమే కొత్త మండలంలో వుంచాలనే అభిప్రాయమైతే హుబ్లీ డివిజన్‌తో బదులు గుంతకల్లును చేర్చడమే సబబుగా వుండగలదు. ఇంతవరకు ప్రజాసంఘాలు, వర్తకసంస్థలు అనేక ఇతరసంస్థలు ఆంధ్ర ప్రభుత్వం కూడా కొత్తమండలంలో గుంతకల్లు డివిజన్‌ను చేర్చవలసినదిగానే కోరినవి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్ర పార్లమెంటు సభ్యులు, ప్రజాసంస్థలు ఈ విషయాలను రైల్వే మంత్రి శ్రీ పాటిల్ దృష్టికి తీసుకొనివచ్చి గుంతకల్లు డివిజన్‌ను తప్పక కొత్త మండలంలో చేర్చడానికి కృషిచేయాలని కోరుతున్నాము."

పార్లమెంటుముందు

బంగారు వర్తకుల ప్రదర్శన

బంగారు కంట్రోలు బిల్లును నిరసిస్తూ 25 లక్షల సంతకాలతో పత్రం సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21

బంగారు కంట్రోలు బిల్లును ఉపసంహరించాలని డిమాండు చేస్తూ నేడు 5 వందల మంది బంగారు వర్తకులు, షరాఫ్‌లు పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనలు జరిపారు. 25 లక్షల సంతకాలతో వీరు స్వీకరుడు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందచేశారు.

బంగారు కంట్రోలు బిల్లును పార్లమెంటు దర్శించబోతున్నది.

దీనికి ముందు వీరు నగర ప్రధాన వీధులలో ప్రదర్శనలు జరిపారు. బంగారు కంట్రోలు బిల్లుకు వ్యతిరేకంగా దేశంలోని 25 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసిన పత్రాలను ఈ ప్రదర్శకులు కొని వచ్చారు.

ప్రదర్శకుల ప్రతినిధివర్గం స్పీకరును కలుసుకొని ఈ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

దొంగ బంగారం వ్యాపారాన్ని, దరలు పెరుగుదలను నిరోధించాలని ప్రవేశపెట్టిన బంగారు కంట్రోలు నిబంధనలు పూర్తిగా నిష్ప్రయోజనమయినవని వీరు అవత్రంలో పేర్కొన్నారు.

బంగారు కంట్రోలు బిల్లుకు నిరసనగా ఢిల్లీ షరాఫ్ మార్కెట్ నేడు కూడా మూసివేయబడింది.

విజయనగరంలో బంగారు వర్తకుల హర్తాళ్

విజయనగరం, డిసెంబరు 18

లోకసభలో చర్చకువచ్చిన బంగారం కంట్రోలు ఆర్డరుకు నిరసనగా నిన్న ఇక్కడ బంగారు, వెండి నగల వ్యాపారులు, తమ దుకాణాలు మూసివేసి హర్తాళ్ జరిపారు.

హిమాచల్ మాజీ గవర్నర్ శ్రీ వి. వి సింగ్, ఉత్తరప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగాఎన్నికైనారు.

చైనా వైఖరికి నిరాకరణ

(1 వ పేజీ తరువాయి)

అంతరంగిక వ్యవహారాల్లో బాహాటంగా జోక్యం కలిగించుకున్నాడు. ఆ తదుపరి భారత కమ్యూనిస్టుపార్టీనే చీల్చి బూనుతున్నారు.

"ఈ చైనాదాడి పరిణామంగా దేశీయ ప్రజాస్వామిక ఉద్యమానికి ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అంతరంగిక ప్రతీపశక్తులకు బలం పుంజుకొనే అవకాశం కలిగించింది." అని తీర్మానం వివరించింది.

చైనాపార్టీ ప్రవర్తన చేస్తున్న "మధ్యంతర మండలం" అనే సూత్రీకరణను తీర్మానం ఖండించింది. ఈ సూత్రీకరణ "వాస్తవానికి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని బలహీన పరుస్తుంద"ని వివరించింది.

యావత్తు పోరాడిన్న దేశాలు, నూతనంగా విముక్తిపొందిన దేశాలూ శాంతిమండలంగా ఏర్పడి, ప్రపంచ వ్యాప్తంగా శాంతికోసం, జనవిధాన నిర్మాణంకోసం గణనీయమైన కృషిగావిస్తున్నవని యీ తీర్మానం తెలియజేసింది.

చైనా ప్రతిపాదిస్తున్న మధ్యస్థ మండలి సూత్రీకరణ ఆచరణలో ఎలాంటి వికృత రూపం దాల్చగలదో ఈ క్రింది ఉదాహరణ స్పష్టం చేస్తున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

"పాకిస్తాన్‌లో అయూబ్ సైనిక నియంతృత్వానికి చైనా నిరాటంకాలు మద్దతునిస్తున్నది. అగ్నేయాసియా సామ్రాజ్య సైనిక కూటమిలో పాకిస్తాన్ సభ్యత్వాన్ని సమర్థించే స్థితికి చైనా దిగజారింది. కాశ్మీరులో జనవాక్య నిర్ధారణ జరపాలన్న పాకిస్తాన్ కోర్కెను స



ఇంగ్లీషు, భారతీయ భాషల్లో రష్యా పాఠ్యగ్రంథాల ప్రచురణ

నిర్వహణకు భారత - సోవియట్ సంయుక్త మండలి ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

రష్యాదేశపు పాఠ్యగ్రంథాలనూ, ఇతర ప్రామాణిక గ్రంథాలనూ ఇంగ్లీషులోకి, భారతీయ భాషలలోకి అనువదించగాని, లేదా వాటి భాషాలకు అనువరణలను రూపొందించగాని, ప్రచురించి సంపిణీ చెయ్యడానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించే దుకుగాను 1984-85 సంవత్సరపు భారత, రష్యా దేశాల సాంస్కృతిక వినిమయ కార్యక్రమం క్రింద ఉభయదేశాల ప్రతినిధుల సంయుక్త మండలి ఒకటి ఏర్పాటుఅయ్యింది ఈమండలిలో చెరి అయిదుగురు చొప్పున భారత, సోవియట్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. భారత ప్రతినిధి వర్గానికి భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కిర్పర్, సోవియట్ ప్రతినిధి వర్గానికి డాక్టర్ స్కుమెలిస్కి అధ్యక్షులుగా ఉంటారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎమ్. సి. దాగ్లా ఈ సంవత్సరం జూన్లో, ఆగస్టు మాసాలలో సోవియట్‌లో పర్యటించిన సందర్భంగా ఈ విషయమై సోవియట్ ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చల ఫలితంగా ఈ సంయుక్త మండలిని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సంయుక్త మండలి ప్రథమ సమావేశం ఈ మాసాంతంలోగాని వచ్చే నెల ప్రారంభంలో గానీ జరుగుతుందని భావిస్తున్నారు.

మద్రాసు రాష్ట్రంలోని మదురై, తిరునల్వేలి, చెంగల్పట్టు, కోయంబత్తూరు జిల్లాలో సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నామని, మద్రాసు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి తెలిపారు.

ఆంధ్రయూనివర్శిటీ వైద్యపరీక్షఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 20

1984 డిసెంబరులో జరిగిన పరీక్షలలో ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు:

ఫస్ట్ యం బి బి యస్. పార్టు 2.

185 66 67 68 70 72 73 75 నుండి 86 89 90 91 93 నుండి 98 202 03 04 05 08 10 12 13 14 15 18 20 నుండి 33 35 37 38 39 40 42 43 45 47 నుండి 51 53 నుండి 57 59 60 62 నుండి 70 72 నుండి 80 412 13 15 16 20 28 నుండి 28 30 32 33 34 35 37 38 39 41 43 నుండి 49 51 53 54 57 60 61 62 63 64 65 67 69 71 నుండి 78 81 83 84 85 86 89 90 నుండి 95 97 98 99 500 02 నుండి 06 10 12 13 15 17 706 07 09 11 నుండి 14 16 18 19 21 24 25 29 30 32 34 37 39 40 41 48 49 52 54 54-ఎ 56 56-ఎ 58 59 60 64 66 71 72 74 నుండి 81 84 87 90 96 97 98 802 04 06 08 నుండి 15 17

జనరల్ సర్జరీలో డిప్లొమా:- 1790 92 1814 15 16

బరౌనీ సమీపంలో రైలు ప్రమాదాలు

పాట్నా, డిసెంబరు 23

బరౌనీ (బీహార్)కి ఏబుత్తున్న దూరంలోగల తిల్రాజ్ స్టేషన్‌వద్ద నేటి ఉదయం రెండున్నర గంటలకు ఈశాన్య మండల రైల్వేకు చెందిన కోడ్ - తిర్హట్ మెయిల్‌లోని ఆరు బోగీలు పట్టాలు తప్పి ప్రమాదం సంభవించింది. కాని ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

ఇదిగాక డిసెంబరు 20 వ తేదీన సాహెబ్‌పూర్ కమల్‌స్టేషన్‌కు పోతున్న మరొక రైలు బండిలోని మూడవ తరగతికి చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఆ ప్రమాద సంభవంలో కూడా ఎవరునూ గాయపడలేదు.

ఈ రెండు రైలు ప్రమాదాల సంభవం గురించి పరిశీలన జరుగుతున్నది

ఘాటైన క్రిమిసంహారిణి
పిరమిడ్ ఫినయిలు
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్ వినోద్ & కంపెనీ,
హైదరాబాద్ - 12
Swastik